## వ్యాధులను గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందించాలి



2లో...


# కరీంనగర్ వార్త

బుధవారం 16, నవంబర్ 2022

16 పేజీలు


## దేశానికే మణిహారంగా తెలంగాణ వైద్య విద్యను

# అభివృద్ధి పరుస్తున్నాం



- స్వరాష్ట్రంలో ప్రతీ ఒక్కరికి సూపర్ స్పెషాలిటీ వైద్యం
- 33 జిల్లాల్లో ప్రభుత్వ వైద్య కళాశాలల ఏర్పాటు దిశగా ముందుకు
- ప్రభుత్వ వైద్య కళాశాలల్లో అదనంగా 1150 సీట్లు
- 57 ఏళ్ల ఉమ్మడి పాలనలో 3 వైద్య కళాశాలలుంటే, 8 ఏళ్ల స్వపరిపాలనలో 12 కళాశాలలు
- రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు
- వర్చువల్ విధానంలో ప్రారంభించిన సిఎం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** దేశానికే మణిహారంగా తెలంగాణ ప్రభుత్వ వైద్య విద్యను, వైద్య సదుపాయాలను అభివృద్ధి పరుస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అన్నారు. రాష్ట్ర వైద్య విద్యలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన నూతన అధ్యాయనానికి నాంది పలికామని ఆయన చెప్పారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రామగుండం, మంచిర్యాల, మహబూబాబాద్, కొత్తగూడెం, సంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి, జగిత్యాలలో నూతనంగా నిర్మించిన 8 వైద్య కళాశాలల్లో విద్యా బోధనా తరగతులను సిఎం కేసీఆర్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు, ఆర్అండ్‌బి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, సిఎస్ సోమేష్ కుమార్, వైద్య శాఖ ముఖ్య కార్యదర్శి రిజ్వి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ 57 సంవత్సరాల ఉమ్మడి పాలనలో తెలంగాణ ప్రాంతంలో కేవలం మూడు ప్రభుత్వ వైద్య కళాశాలలు మాత్రమే ప్రారంభమాయ్యయని, గత ఎనిమిదేళ్లలో స్వరాష్ట్రంలో 12 ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.



2 లో...



# కుదిరిన సయోధ్య

- ఒక్కటైన వివేక్, సత్యనారాయణ
- వీరిద్దరి మధ్య చిచ్చు లేపింది ఒక చోటా నాయకుడే? - భాజాపా శ్రేణులలో ఆనందాలు

2లో...

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం అసెంబ్లీ నియోజక వర్గంలో ఎడ మొఖం, పెడ మొఖంతో ఉండే బిజెపి నాయకులు ప్రధాన మంత్రి పర్యటనతో ఇద్దరూ కలిసి పోయిన ఉదంతం జరిగింది. ఈ కలయికతో ఒకరిద్దరు నాయకులు ఏమో గానీ బిజెపి నాయకులు, కార్యకర్తల్లో మాత్రం పండగ వాతావరణం కనిపిస్తుంది. నాలుగు రోజుల క్రితం రామగుండం ఎన్టీపీసీలో జరిగిన ఆ బహిరంగ సభ సందర్భంగా ఏర్పాట్లను సమీక్షించే వీరికి కొందరి మాట సహాయ, సహకారాల ఫలితంగా వీరిద్దరూ మాట మాట కలిసింది. ఇంకే పాత పరిచయాలు, పాత దోస్తానా ఆ ఇద్దరిని కలిపివేసింది. ఆ ఇద్దరు పెద్దపల్లి మాజీ పార్లమెంట్ సభ్యులు, జాతీయ బిజెపి నాయకులు డాక్టర్ వివేక్ వెంకటస్వామి, రామగుండం మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ. వీరిద్దరూ గతంలో కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలో కలిసి పని చేశారు.





# తొలిమెట్టు గట్టెక్కేనా..!

ప్రాథమిక విద్య బలోపేతానికి పెద్దపీట

- విద్యార్థుల సామర్థ్యం పెంపుకు దోహదం - జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి

**కోనరావుపేట,ప్రభాతవార్త:** కరోనా సమయంలో రెండేళ్లు విద్య వ్యవస్థ గాడిదప్పింది. ఆ సమయంలో విద్యార్థుల సామర్థ్యం కాస్త తగ్గిపోవడంతో తిరిగి విద్యార్థుల్లో పూర్వ వైభవం తీసుకవచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది.ఇప్పుడు ఇప్పుడే పాఠశాలలు సక్రమంగా నడుస్తుండడంతో విద్యార్థులకు నాణ్యమైనా విద్యతో పాటు చదువు పట్ల పట్టు సాధించేందుకు ప్రభుత్వం చర్యలకు పూనుకుంది. ప్రాథమిక విద్యను బలోపేతం చేసేందుకు ఒకటవో తరగతి నుంచి ఏడవ తరగతి విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి సారించింది.

2వ పేజీలో...



## కేసీఆర్ ఒక్క మాటైనా

# నిలబెట్టుకున్నాడా..?



2లో...

- ప్రాజెక్టులతో ఎవరికి మేలు జరుగుతుంది..?
- కాళేశ్వరం ప్రాజెక్ట్ కెసిఆర్ ఫామ్ హౌస్ కోసమే నిర్మించారా
- ప్రజా సంక్షేమ పాలన అందించడమే వైఎస్సార్ తెలంగాణ పార్టీ లక్ష్యం
- బిజెపి, టిఆర్ఎస్ నాయకులపై షర్మిల ఘాటైనా వ్యాఖ్యలు

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడంలో, మాటను నిలబెట్టుకోవడంలో విఫలం అయ్యాడని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు.

# దేశానికే మణిహారంగా తెలంగాణ వైద్య విద్య అభివృద్ధి పరుస్తున్నాం

మొదటి పేజీ తరువాయి...

ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత సిద్ధిపేట, నల్గొండ, సూర్యపేట, మహబూబ్ నగర్ జిల్లాలో మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేశామని, భద్రాద్రి కొత్తగూడెం, నాగర్ కర్నూర్, వనపర్తి, మంచిర్యాల, జగిత్యాల, సంగారెడ్డి, రామగుండం, మహబూబాబాద్ జిల్లాలో వైద్య కళాశాలలోవిద్య బోధన నేడు ప్రారంభించడం సంతోషంగా ఉందని చెప్పారు. దీని కోసం కృషి చేసిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు సిఎం కెసిఆర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఉద్యమ నాయకులు మంత్రిగా బాధ్యతలు చేపట్టిన హరీష్ రావు నిరంతర పర్యవేక్షణ పలితంగా దీనిని సాధించామని సిఎం కెసిఆర్ అన్నారు. ఎనిమిది ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రారంభోత్సవానికి కృషి చేసిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని సిఎం ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రంలో నూతన వైద్య కళాశాలల ఏర్పాటుతో ఇతర దేశాలకు వెళ్లి అభ్యసించాల్సిన దుస్థితి తపన్పిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగా ఎంబిబిఎస్, పిజి, సూపర్ స్పెషాలిటీ సీట్లు గణనీయంగా పెరిగాయని, ప్రత్యేక తెలంగాణ ఏర్పడే నాటికి 850 ఎంబిబిఎస్ సీట్లు ఉండగా, ప్రస్తుతం 2790 సీట్లకు, 515 ఉన్న పిజి సీట్లు 1180కి, 70 సూపర్ స్పెషాలిటీ సీట్లు ప్రస్తుతం 152కు పెరిగాయని సిఎం తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు అయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ప్రస్తుత సంవత్సరం మరో 8 వైద్య కళాశాలలు, వచ్చే సంవత్సరం 9 కళాశాలల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేశామని సిఎం చెప్పారు. జిల్లాలై వైద్య కళాశాలతోపాటు నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని, ప్రతీ జిల్లాకు ఒక్కో పారామెడికల్ కోర్సు అందే విధంగా ప్రణాళిక రూపొందించి విద్యా సంస్థలు ఏర్పాటు చేయాలని సిఎం కెసిఆర్ వైద్య



ఆరోగ్య శాఖ మంత్రి ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశం అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ ఎనిమిది మెడికల్ కాలేజీలు ఒకేసారి ప్రారంభించడం చాలా సంతోషకరమని, జిల్లాలోని రామగుండం ప్రాంతానికిమెడికల్ కళాశాల మంజూరు చేసినందుకు కలెక్టర్ సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రామగుండంలో 150 సీట్లు ఉన్నాయని, మొదటి దఫాలో 96సీట్లు విద్యార్థులకు కేటాయించామని చెప్పారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, రామగుండం నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, ప్రజాప్రతినిధులు, రామగుండం ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ హిమ బిందు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సబంధించిన అధికారులు ఉన్నారు.

# కేసీఆర్ ఒక్క మాటైనా నిలబెట్టుకున్నాడా..?

మొదటి పేజీ తరువాయి...

ప్రజల సంక్షేమ పాలన అందించడమే లక్ష్యంగా, ప్రజలతో మమేకం అయి వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో ప్రజా ప్రస్థాన పాదయాత్ర కొనసాగుతుందని షర్మిల ఉద్ఘాటించారు. మంగళవారం కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి మండలం రుక్మాపూర్, కరీంనగర్ రూరల్ మండలం, కరీంనగర్‌లో షర్మిల పాదయాత్ర కొనసాగింది. ప్రజల నుండి విశేష స్పందన లభించింది. షర్మిల పాదయాత్రలో బిజెపి, టిఆర్ఎస్ పార్టీ నాయకులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ వద్ద వైఎస్ఆర్‌టిపి భారీ బహిరంగ సభ నిర్వహించి పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రసంగించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాటల్లో ఒక్కటైన నిలబెట్టుకున్నారా అని ప్రశ్నించారు. ప్రాజెక్టుల నిర్మాణాల పేరుతో కమీషన్లు దండుకుంటున్నారని, ఒక్క ఎకరానికైన కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో రైతులకు సాగు నీరు అందించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అవినీతి పాలన పెరిగిపోయిందని, ప్రాజెక్టుల పేరుతో టిఆర్ఎస్ కమీషన్ల దందా చేస్తుందని షర్మిల ఆరోపించారు. కరీంనగర్ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించింది స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు ఏ అభివృద్ధి కొత్తగా చేశారో తెలపాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఉన్న కూడా ఇక్కడి రైతులకు ఒక్క ఎకరానికి సాగు నీరు అందడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నీళ్ళు కెసిఆర్ ఫామ్ హౌస్ తరలిస్తున్నారని ఆరోపించారు. ప్రాజెక్ట్ కట్టింది కమీషన్ల కోసమా రైతులకు సాగు నీరు అందించేదుకా అని ప్రశ్నించారు. నీళ్ళు, నిధులు ఎక్కడ ఉన్నాయో టిఆర్ఎస్ నాయకులు చెప్పాలన్నారు. కరీంనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రి గంగుల కమలాకర్ ఇక్కడ ఏం అభివృద్ధి చేశారో ప్రజలు అంతా గమనిస్తున్నారని అన్నారు. గంగుల కమలాకర్ గ్రానైట్ మాఫియా, ఇసుక మాఫియా, భూమాఫియాను పెంచి పోషిస్తూ కరీంనగర్‌కు డాన్ అయ్యాడని ఆరోపించారు. తొండ ముదిరి ఊసరవెల్లి అయినట్లు గంగుల ముదిరి రంగుల కమలాకర్ అయ్యాడని విమర్శించారు. గంగుల డబ్బు సంపాదనే సింగిల్ ఎజెండాగా పని చేస్తున్నారని పేర్కొన్నారు. గంగుల ఇంట్లో ఈడి, ఐటి సోదాలు కూడా చేసిందన్నారు. బీసి సంక్షేమ మంత్రి గంగుల బీసిల కోసం ఏం పోరాటం చేస్తున్నారని, బీసి హాస్టల్ ఎలా ఉన్నాయో చూడాలని అన్నారు. బీసి కార్పోరేషన్ అనేది బ్రతికే ఉందా, బీసిలకు ఆత్మ గౌరవ భవనాలు ఇచ్చారా మరి అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 20 లక్షల రేషన్ కార్డులు పెండింగ్ కార్డులు ఉన్నాయని, మరి ఎందుకు కార్డులు ప్రభుత్వం ఇవ్వడం లేదో తెలపాలని డిమాండ్ చేశారు. వైఎస్ఆర్ హయాంలో నిత్యావసర వస్తువులు అన్ని ఇచ్చే వారని, ఇప్పుడు ఆ పరిస్థితులు లేవన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్‌లకు కమీషన్లు వస్తే చాలు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. దోపిడి చేయడంలో టిఆర్ఎస్ నాయకులు ముందున్నారని అన్నారు. అధికారం, డబ్బు పిచ్చి పట్టింది ఈ నాయకులకు కదా అని ప్రశ్నించారు. ఎవరో వచ్చి ఏదో దోచుకుపోతారనే ఇక్కడి ప్రజలను నమ్మించి మళ్ళీ రాజకీయ పార్టీలు అధికారంలోకి రావాలని చూస్తున్నాయని మండిపడ్డారు. ఎవరైనా ప్రశ్నిస్తే డబ్బులు వెదజల్లుతున్నారు,




వినకుంటే దాడులు చేపించి వారి నోర్లు మూయిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీకి తప్పా వేరే పార్టీకి స్థానం లేదన్న వారి నోర్లను తెలంగాణ ప్రజలు రాబోయే ఎన్నికల్లో ముయిస్తారని తెలిపారు. ఎవరి కోసం ఎవరు పిచ్చా ఆసుపత్రి కట్టిస్తారో రాబోయే రోజుల్లో తెలిసిపోతుందన్నారు. నీళ్ళు ఎత్తుకుపోయేది కెసిఆర్ అని కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి ఫామ్ హౌజ్‌కు ఎత్తుకుపోయిన దొంగ కెసిఆర్ అని అన్నారు. ప్రాణహిత, చేవెళ్ళ ప్రాజెక్టులతో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలని అనుకున్నారని తెలిపారు. ప్రాజెక్టులకు రీడిజైన్ చేసి లక్షల కోట్లు దోచుకుంటున్నారని మండిపడ్డారు. శ్రీపాద, ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా 2 లక్షల ఎకరాలకు సాగునీరు వైఎస్ఆర్ అందించారని తెలిపారు. ఎస్సారెస్పీ ద్వారా లక్షల ఎకరాలకు సాగు నీరు ఇచ్చేలా వైఎస్ఆర్ కృషి చేశారని అన్నారు. వైఎస్సార్ సాగునీరు ఇస్తేనే కరీంనగర్ జిల్లా సస్యశ్యామలం అయ్యిందన్నారు. ఇక్కడి భూములకు విలువ పెరిగింది అంటే వైఎస్సార్ కృషి కదా అని పేర్కొన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ రాష్ట్రంలో అవినీతి జరుగుతుంటే ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. గ్రానైట్ మాఫియా మీద ఎందుకు మాట్లాడడం లేదు. ఈడి వచ్చి సోదాలు చేస్తుంటే ఒక్క మాట కూడా బండి సంజయ్ ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. ఎందుకంటే బండి సంజయ్, మంత్రి గంగుల ఇద్దరు ఒక్కటే అని అన్నారు. అన్నిట్లో ఇద్దరికి వాటాలు ఉన్నాయని ఆరోపించారు. స్మార్ట్ సిటి అని చెప్పి నిధులు వస్తే ఏం చేశారో ప్రజలకు తెలపాలన్నారు. బండి సంజయ్‌కి మత పిచి ఉందని అందుకే తలకాయ లేని ఎన్నో మాటలు చెప్తున్నాడన్నారు. మంత పేరుతో చిచ్చు పెట్టి చలి కాచుకోవాలన్నదే బిజెపి రాజకీయమన్నారు. మతం పేరుతో రాజకీయాలు తప్పా, ప్రజల కోసం ఏనాడు మాట్లాడలేదని తెలిపారు. మత పిచ్చి మాటలు మాట్లాడుతుంటే కనీసం చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని అన్నారు. మత పిచ్చి ఉన్న వాళ్ళే బిజెపికి కావాలన్నారు. బిజెపి ఎన్ని మాటలు చెప్పింది. వైఎస్ఆర్ అమలు చేసిన పథకాలతో పాటు మరెన్నో నూతన ప్రజా సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజలకు వైఎస్ఆర్‌టిపిని గెలిపిస్తే అందిస్తామన్నారు. వైఎస్సార్‌పై చూపించిన ప్రేమ తన బిడ్డనైన తనపై కూడా చూపించాలని కోరారు. రాజన్న రాజ్యం వస్తే ప్రజలందరూ సంతోషంగా ఉంటారని పేర్కొన్నారు.

## వ్యాధులను గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్**

మొదటి పేజీ తరువాయి...

**చొప్పదండి ప్రభాతవార్త:** వ్యాధులను ప్రాథమిక స్థాయిలోనేగురించి మెరుగైన వైద్య సేవలు అందించినప్పుడే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్య భవిష్యత్తు అందించగలమని జిల్లా కలెక్టర్‌ఆర్‌వి కర్ణన్ అన్నారు. మంగళవారం చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ సైనిక్ బాలుర పాఠశాలలోనిర్వహించిన మెగా హెల్త్ క్యాంపు ద్వారానిర్వహిస్తున్న పరీక్షలను రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల స్థితిగతులు, సౌకర్యాలను గురించి అధికారులను అడిగి తెల్సుకున్నారు. అనంతరంవిద్యార్థులతో మాట్లాడుతూ వారికి అందిస్తున్న సౌకర్యాలు పాఠశాలలో చెబుతున్న పాఠాలు, భవిష్యత్తు ప్రణాళికలు,బజన ఏర్పాట్లను గురించి అడిగి తెల్సుకున్నారు. అనంతరంమెగా హెల్త్ క్యాంపు ద్వారా వైద్య పరీక్షలను నిర్వహించిన 447 మందివిద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను వారి ఆరోగ్య సమస్యలను గురించి వాకబు చేసి బాల, బాలికల వారిగా మెరుగైన వైద్య సేవలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిలుక రవీందర్, రుక్మాపూర్ గ్రామ సర్పంచ్ చిలుక లింగయ్య, చొప్పదండి మండల తహసీల్దార్ అంబటి రజిత, ఎంపిడిఓ స్వరూప, ఎఆర్‌సి యం. సూర్యప్రకాష్‌రావు, కళాశాల డైరెక్టర్ పి.ఆర్. రవికుమార్, ప్రిన్సిపల్ సి.హెచ్. లచ్చయ్య, పాఠశాల సిబ్బంది వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# కుదిరిన సయోధ్య

మొదటి పేజీ తరువాయి...

అసలు సొమారపు సత్యనారాయణ అప్పటి కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు కేంద్ర మంత్రి స్వర్గీయ వెంకటస్వామి ఆశీస్సులతో రాజకీయాలలో ప్రవేశించి కాక అండతో కాంగ్రెస్ పార్టీలో చేరి ఆయన మద్ధతుతో రామగుండం మున్సిపల్ చైర్మన్‌గా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి రాజకీయ అరంగేట్రం చేశారు. అప్పటి నుంచి సొమారపు సత్యనారాయణకు వెంకటస్వామి అన్న ఆయన కుటుంబం అన్న ఎనలేని గౌరవం. ఇటీవల కాలంలో వివేక్ వెంకటస్వామికి గత ఎన్నికలలో పెద్దపల్లి పార్లమెంట్‌కు టిఆర్ఎస్ పార్టీ టికెట్ చివరి నిమిషంలో ఇవ్వడానికి నిరాకరించారు. దాంతో ఆయన తీవ్ర మనస్థాపం చెంది భారతీయ జనతా పార్టీలో చేరి క్రియాశీల రాజకీయాలలో తనకంటూ ఒక ప్రత్యేకతతో కొనసాగుతున్నారు. రామగుండం టిఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్న సొమారపు సత్యనారాయణ కూడా గత అసెంబ్లీ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఆ తరువాత జరిగిన రాజకీయ పరిణామాల ఫలితంగా ఆయన కూడా భాజాపాలో చేరి ఆయన కూడా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. ఆ ఇద్దరు ఆ రకంగా పార్టీలో సందర్భంగా జిల్లా జిల్లా కమిటీలో ఒక ప్రధాన పదవీని కావాలనడం, అప్పటికే జిల్లా కమిటీ నియమించి రాష్ట్ర కమిటీ ఆమోదం కోసం పంపామని చెప్పడం, ఇరువైపులా ఇబ్బంది కర పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇక దీనిని అదునుగా తీసుకొని సొమారపు సత్యనారాయణపై లేని పోని చాడీలు చెప్పి ఇద్దరి మనస్సులను దెబ్బ తీయడంలో ఆ చోట నాయకుడు సక్సెస్ అయ్యాడు. దీంతో ఆ ఇద్దరి మధ్య ఆ గ్యాప్‌ను అదే పద్ధతిలో పెంచుతూ సదరు నాయకుడు అమితానందం అనుభవిస్తున్నాడు. వివేక్ అత్యంత సన్నిహితంగా ఉండే ఈయనపై గోదావరిఖనిలో చాలా మంది వివేక్ పాత కార్యకర్తలు కూడా తమపై ఏదో తప్పుడు సమాచారం ఇస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. వివేక్ ఇంతకు ముందు లాగా మాతో అంత సన్నిహితంగా ఉండటం లేదని కొందరు వాపోతున్నారు. గత పార్లమెంట్ ఎన్నికలలో సారు మంచి మెజారిటీతో గెలుస్తారని పాత కార్యకర్తలు చెప్పినప్పటికీ ఈ ఒక్కడే ఎందుకో వివేక్‌ను పోటీలో ఉండకూడదని పట్టుబట్టారని ఇప్పటికీ కొంత మంది ఆయన సన్నిహితులు బాధలు వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ సొమారపు సత్యనారాయణ, వివేక్ వెంకటస్వామి ఇద్దరు కలిసి ఒకరింటికి ఒకరు రావడం ఇద్దరిలో ఆనందం కనిపిస్తుందని కొందరు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వీరి కలయిక కలకాలం నిలిచి ఉండాలని ఆకాంక్షిస్తున్నారు.

# తొలిమెట్టు.. గట్టెక్కెనా?

మొదటి పేజీ తరువాయి...

అందులో భాగంగా ప్రభుత్వం ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ(ఎఫ్ఎల్ఎన్) ఆధ్వర్యంలో తొలిమెట్టు కార్యక్రమానికి విద్యాశాఖ శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమం ఆగష్టు 15 నుంచి ప్రారంభం కాగా, మొదటి విడుత పూర్తి చేసుకుంది. కోనరావుపేట మండలంలో 33 ప్రాథమిక పాఠశాలలు ఉండగా, 4 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. వీటిలో తిరిగి విద్యార్థులకు పూర్వవైభం తీసుకవచ్చేందుకు ప్రభుత్వం మండలానికి ఒకరిని నోడల్ అధికారిగా నియమించింది. అధికారి పర్యవేక్షణలో నలుగురు ఆర్పీలు పనిచేస్తారు. ఈ విద్యార్థుల్లో నైపుణ్యం పెంచెందుకు ఇప్పటికే పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న హెచ్‌ఎం,ఎస్‌జీటీలు,స్కూల్ అసిస్టెంట్‌లకు మూడు విడుతలుగా ప్రత్యేక శిక్షణ కూడా ఇచ్చారు. దీంతో విద్యార్థుల్లో భాష పరిజ్ఞానం, గణిత శాస్త్రంలో కూడికలు,తీసివేతలు,గుణకారాలు, భాగహారం పై మరింత పట్టు సాధించేందుకు పక్కా ప్రణాళిలతో విద్య బోధన చేస్తుంటారు. విద్యార్థుల సామర్థ్యం తెలుసుకునేందుకు ప్రత్యేక ప్రశ్న పత్రం సైతం తయారు చేసింది. విద్యార్థుల ప్రగతిని ప్రతి రోజు కోఆర్డినేటర్ పర్యవేక్షిస్తుంటారు. విద్యార్థులు సాధించిన ప్రగతిని ప్రత్యేక యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో జిల్లా కమిటికి నివేధికలు పంపుతున్నారు. కాని ప్రభుత్వం ఆశించిన రీతిలో కార్యక్రమం ముందుకు సాగుతుందా, లేకా గతంలో ప్రవేశపెట్టిన కార్యక్రమాల మాదిరిగా నీరుగారిపోతుందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గతంలో త్రీ ఆర్ట్,ఏబీసీ పేరుతో ప్రవేశపెట్టిన కార్యక్రమాల్లో విద్యార్థుల సామర్థ్యాల పెంపునకు కృషి చేసింది. కానీ అధికారుల పర్యవేక్షణ లోపంతో ఆశించిన స్థాయిలో ఫలితాలు సాధించలేదు. దీంతో రెండేళ్ల పాటు కరోనాతో విద్యా వ్యవస్థ కాస్త కుంటు పడడంతో ఈ కార్యక్రమాలు కాస్త నీరుగారిపోయాయి. ఈ కార్యక్రమం ద్వారా విద్యలో వెనుబడిన విద్యార్థులను గుర్తించి, వారి పట్ల ప్రత్యేక దృష్టి సారించి, మంచి ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. తొలిమెట్టు పూర్తిస్థాయిలో విజయవంతం చేసేందుకు నిత్యం పర్యవేక్షణలో ఉండి, ఉపాధ్యాయులకు కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తే, ఆశించిన ఫలితాలు వస్తాయని పలువురు ఉపాధ్యాయులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏదిఏమైనా తొలిమెట్టు కార్యక్రమమైనా విజయవంతం కావాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

**పకడ్బందీగా అమలు..: శారద, మండల నోడల్ అధికారి, తొలిమెట్టు**

మండలంలో తొలిమెట్టు కార్యక్రమంను పకడ్బందీగా అమలు చేస్తున్నాం. విద్యార్థులను రాయడం,చదవడం లాంటివి పూర్తి స్థాయిలో వచ్చే విధంగా వారినంతా గ్రూప్‌లుగా తయారు చేసి, విద్యాబోధన సాగిస్తాం. ప్రతి రోజు విద్యార్థులు ప్రతిభ ఏవిధంగా ఉందని పర్యవేక్షణ చేస్తున్నాం. విద్యార్థుల్లో చదవడం, రాయడం కదలిక వచ్చింది, మరింతా మెరుగైనా విద్యను విద్యార్థులు వంద శాతం సాధించే పూర్తి స్థాయిలో కష్టపడుతున్నాం. ప్రతి నెల ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి, విద్యార్థులకు బోధన పద్దతుల పై సమీక్ష నిర్వహిస్తున్నాం. ప్రతి నెల మండలంలోని యాభై శాతం పాఠశాలలను పర్యవేక్షించడంతో పాటు ప్రగతి నివేధికలను జిల్లా కమిటీకి అప్పగించడం జరుగుతుంది. గతంలో కంటే ఇప్పుడు విద్యార్థుల నుంచి మెరుగైనా ఫలితాలు వస్తున్నాయి, ఉపాధ్యాయులు సైతం అదే తరహాలో విద్యా బోధన సాగించడంతో ఈ కార్యక్రమం విజయంతంగా ముందు సాగుతుంది. దీని పై జిల్లా కలెక్టర్,డీఈవోలు ప్రత్యేక దృష్టి సారించారు. వారి ఆదేశాల మేరకు ఆశినంతంగా తొలిమెట్టు కార్యక్రమం సాగుతోంది.

# చిన్నారులకు టీడీ ఇంజక్షన్లు వేయించాలి

## -సర్పంచ్ పద్మ




రామగిరి, నవంబర్15, ప్రభాతవార్త

10సంవత్సరాల నుంచి 16సం చిన్నారులందరికీ (టీడీ) టేటనస్ డిప్తీరియా ఇంజక్షన్లు తప్పానిసరిగా వేయించాలని కల్వచర్ల గ్రామా సర్పంచ్ గంట పద్మ అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే మంగళవారం రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంల్లోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ (ప్రైయివేట్ పాఠశాల్లో) చదువుతున్న 10సంవత్సరాల నుంచి 16సం చిన్నారులకు (టీడీ) టేటనస్ డిప్తీరియా ఇంజక్షన్లు వేశారు. ఈ సందర్భంగా పాల్గోన్న సర్పంచ్ గంట పద్మ మాట్లాడుతూ ధునుర్వాదం, దగ్గు రాకుండా ఉండేందుకు ఈ ఇంజక్షన్లు పని చేస్తాయన్నారు. ప్రతి 10సంవత్సరాల నుంచి 16సం చిన్నారులందరికీ (టీడీ) టేటనస్ డిప్తీరియా ఇంజక్షన్లు తప్పానిసరిగా వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ తిరుపతి రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్, శ్రీధర్ బాబు, అనిల్‌కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డిలు, ఉప సర్పంచ్ కనుకయ్య, సింగిల్ విండో డైరెక్టర్ సైండ్ల సత్యనారాయణ, ఏఎన్ఎంలు తిరుమల, తార, ఆశా వర్కర్లు విజయ, స్వప్న, రాజ్యలక్ష్మి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులున్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన శ్రీధర్ బాబు

రామగిరి, నవంబర్15, ప్రభాతవార్త



రామగిరి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మృతుల కుటుంబాల సభ్యులను మంథని ఎమ్మెల్యే (ఏఐసీసీ కార్యదర్శి) దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పరామర్శించిన సానుభూతి వ్యక్తం చేశారు. వివరాల్లోకి వేళ్ళితే మంగళవారం రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామంకు చెందిన ముడుసు లక్ష్మి, కొప్పుల బాలాజీ, సాగర్ల రాజయ్యలు, అదే విధంగా లద్నాపూర్ గ్రామంకు చెందిన రామిల్ల కవిత, సిలివెరి కుమార్, తాటి బాలయ్య గౌడ్‌లు, ఇటీవలే వివిధ ఆనారోగ్యా కారణాలతో మృతి చెందారు. కాగా వారి ఇంటీకి వేళ్ళిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు వారి కుటుంబాల సభ్యులను పరామర్శించారు. అదే విధంగా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్న ఆయన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్ళుర్పించారు. అనంతరం రత్నాపూర్ గ్రామంకు చెందిన మద్దెల నర్సయ్య, బెజ్జాల రాజమల్లు, ఈర్ల పోశాలు, వేర్వురు ఆనారోగ్యా కారణాలతో బాధపడుతున్నారు. కాగా వారి ఇంటికి వేళ్ళి పరామర్శించి ఆరోగ్యా పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వేంట మంథని బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్, మండల అధ్యక్షులు తోట చంద్రయ్య, ఎంపిటీసీలు కొప్పుల గణపతి, చిందం మహేష్, సీనియర్ నాయకులు వనం రాంచందర్ రావు, కాట సత్యం, ఎరుకల బాబురావు, కండే పోశం, తదితరులున్నారు.

## క్రిస్మస్ వేడుకలపై మంత్రి కొప్పుల ఈశ్వర్ సమీక్ష సమావేశం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



క్రిస్మస్ వేడుకలపై సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మంగళవారం తన క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది క్రైస్తవ కుటుంబాలకు నాణ్యమైన దుస్తులు పంపిణీ చేయాలని నిర్ణయించారు.రాష్ట్ర వ్యాప్తంగా క్రిస్టియన్ వర్గంలోని అతి బీద కుటుంబాలకు రెండు లక్షల 25 వేల చీరలు పంపిణీ చేయాలని అధికారులకు మంత్రి కొప్పుల సూచించారు.డిసెంబర్ మొదటి వారంలో క్రిస్మస్ వేడుకలకు సంబంధించిన సమావేశాలు ఏర్పాటు చేయాలని,ఈ సందర్భంగా దుస్తులు పంపిణీ చేయాలనేది టాస్కో అధికారులకు మంత్రి ఆదేశించారు.ఈ సమావేశంలో తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ రాజీవ్ సాగర్,మైనారిటీ కార్పొరేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ హెచ్‌ఎం.నదీమ్,రిటైర్డ్ ఐపీఎస్ ఆఫీసర్ ఏకే ఖాన్,క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ఎండి కాంతి వెస్లీ,మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ కాసి,టాస్కో జెడి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సంఘాల్లో తీసుకున్న రుణాలు సక్రమంగా వినియోగించుకోవాలి

### జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకట్‌రెడ్డి

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే తీసుకున్న రుణాలు సక్రమంగా వినియోగించుకొని అభివృద్ధి చెందాలని అందుకోసం ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు చేసుకొని ఆర్థికంగా ఎదగాలని అన్నారు.మంగళవారం లక్ష్మిపూర్ గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత పైన మహిళ సంఘాల సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఉమ్మడి జిల్లా ఆర్‌బిఐ అధికారి అనిల్‌కుమార్ కొలబరే,లీడ్ బ్యాంక్ ట్రైనర్ మధుసూధన్,సర్పంచ్ చెరకు జాన్,ఎంపిటిసి ఎన్.సునీత,ఎపిఎం వి.గంగాధర్,సిసి పి.గంగారాం,విఓఏలు రాజ్యలక్ష్మి,భాగ్యలక్ష్మి,ఎస్‌ఎచ్‌జి సభ్యులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి కెసిఆర్ మంగళ వారం రాష్ట్రంలో 8 నూతన వైద్య కళాశా లలను వర్చువల్‌గా ప్రారంభో త్సవం చేయడం జరి గిందని, ఒక్కో వైద్య కళా శాలలో 150 సీట్ల చొప్పున, జగిత్యాలలో సైతం 150 సీట్లతో మెడికల్ కాలేజి తరగతులు ప్రారంభం కానున్నాయని అన్నారు.వర్చువల్‌గా మెడికల్ కాలేజి ప్రారంభ కార్యక్ర మంలో ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు ఆర్అండ్‌బి మంత్రి ప్రశాంత్‌రెడ్డి, ట్రాన్స్పోర్ట్ శాఖ మంత్రి పువ్వాడ అజయ్,జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్, ఎమ్మెల్యేలు దివాకర్‌రావు,సండ్రా వెంకట వీరయ్య, నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమం అనంతరం ముఖ్యమంత్రికి పుష్పగుచ్చం అందజేసి ధన్యవాదాలు తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్.

## ప్రాథమిక పరీక్షలోఅర్హత సాధించిన అభ్యర్థులు 3కె రన్ సద్వినియోగం చేసుకోవాలి

### - కాంగ్రెస్ యువజన నాయకుడు ఇనుముల ప్రదీప్

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలో తెలంగాణ ఎస్ఐ, కానిస్టేబుల్ ప్రిలీమ్స్ పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 17న గురువారం 3కె రన్‌ను నిర్వహించనున్నట్లు యువజన కాంగ్రెస్ నాయకుడు ఇనుముల ప్రదీప్ తెలిపారు. ఈ 3కె రన్‌ను ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులు, అదే విధంగా ఆసక్తి గల వారు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.



ఈ రన్‌ను శాలగుండ్ల పల్లి గ్రామ సమీపం నుంచి కాసర్ల గడ్డ వరకు నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. రన్‌లో పాల్గొనే లోయర్, షూ ధరించి రావాలని సూచించారు. ఈ రన్‌లో విజేతలుగా నిలిచిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## బొగ్గు నాణ్యతలో రాజీపడొద్దు

### -క్వాలిటీ జీయం కెవి రావు

రామగిరి, నవంబర్15, ప్రభాతవార్త



సింగరేణి సంస్థలో ఉత్పత్తి చేస్తున్న బొగ్గు నాణ్యతలో రాజీపడకుండా నిరంతరంగా కార్మికులు, అధికారులు కలిసి కట్టుగా పని చేయాలని రామగుండం రీజియన్ క్వాలిటీ జీయం కెవి.రావు అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే మంగళవారం రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని ఓసిపి2 ఉపరితల గనిని ఆయన సందర్శించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ఉత్పత్తి చేస్తున్న బొగ్గు నాణ్యతలో రాజీపడకుండా నిరంతరంగా కార్మికులు, అధికారులు కలిసి కట్టుగా పని చేయాలన్నారు. నాణ్యమైన బొగ్గు వెలికితీతలో భాగంగా చేసే ఉత్పత్తిలో అక్కడక్కడా వచ్చే బండరాయిలను, అదే విధంగా సేల్ బొగ్గును నిరంతరంగా పరిక్షింస్తూ వేరు చేసి వినియోగదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన బొగ్గు సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు బివి సత్యనారాయణ, రాజేష్, మురళి తదితర అధికారులు కార్మికులున్నారు.

## జగిత్యాల ఎమ్మెల్యేను కలిసిన మైనార్టీ నాయకులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను కలిసి పలు సమస్యల్ని వివరించిన జగిత్యాల పట్టణ మైనార్టీ నాయకులు,మార్కెట్ కమిటీ జగిత్యాల,మ్యాంగో మార్కెట్ ట్రేడర్‌లు.జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్‌ని కలిసి జామ మజీద్,ఉర్దూ ఘర్ అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేయాలని,పట్టణ ముస్లిం మైనార్టీల పలు సమస్యలను వివరించారు.అనంతరం ఎమ్మెల్యేను కలిసిన మార్కెట్ కమిటీ,మ్యాంగో మార్కెట్ ట్రేడర్‌లు చల్‌గల్‌లో నిర్మిస్తున్న మ్యాంగో షెడ్లును వచ్చే సీజన్‌లోగా పూర్తి చేయాలని,మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయాలని కోరగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత ఈఈ రహమాన్,అధికారులకు ఫోన్ ద్వారా సమస్యలను తెలిపి త్వరితగతిన పూర్తి చేయాలని,వచ్చే సీజన్ నాటికి మ్యాంగో మార్కెట్ అందుబాటులోకి తేవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ నక్కల రాధరవీంధర్‌రెడ్డి,పట్టణ మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,జామా మసీద్ ప్రెసిడెంట్ సిరాజ్,ఎఎంసి వైస్ చైర్మన్ అసిఫ్,మ్యాంగో మార్కెట్ ప్రెసిడెంట్ మంజూర్,సెక్రటరీ జలీల్,నాయకులు రియాజ్ ఖాన్,ఇర్ఫాన్, అరిఫ్, తస్లిం,పాషా, జాకీ, అజ్జు,బాబా, ఖాజీం, అలి,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డికి వినతి పత్రం

## పార్టీ కోసం కష్టపడిన నాయకులకే పదవులు ఇవ్వాలని విన్నపం

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ పదవి తన సతీమణి గుల్లి విదిషారానికి కేటాయించాలని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డికి టిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త గుల్లి ప్రతాప్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టిఆర్ఎస్ సీనియర్ కార్యకర్తగా పనిచేస్తున్న ఆయన మాట్లాడుతూ... టిఆర్ఎస్ సీనియర్ కార్యకర్తగా పనిచేస్తున్న నేను జమ్మికుంట పట్టణంలో టిఆర్ఎస్ పార్టీలో మొదటి నుండి టిఆర్ఎస్ విద్యార్థి విభాగం, టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగంలో పార్టీ కోసం కష్టపడి పనిచేయడం జరిగిందని అన్నారు. ఇంత వరకు నేను పార్టీ సంబంధించిన ఎటువంటి పదవి కూడా ఆశించలేదని, తెలంగాణ ఉద్యమ సమయంలో పార్టీకి ఎంతగానో పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేశానన్నారు. అదే విధంగా కొన్ని సందర్భాల్లో చాలసార్లు లాఠీ దెబ్బలు తిని పార్టీ కోసం, తెలంగాణ రాష్ట్రం కోసం పనిచేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఏ ఎలక్షన్స్ జరిగినా ప్రచారం చేయడం జరిగిందని అన్నారు. ఇటీవల జరిగిన హుజురాబాద్ ఉప ఎన్నికల్లో ఇతర పార్టీ నాయకులు నాపై కేసులు పెట్టి ఇబ్బందులు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు మాకు అవకాశం ఇచ్చి ప్రజలకు మరింత సేవ చేసే విధంగా సహకరించాలన్నారు. స్థానిక మార్కెట్ కమిటి చైర్మన్ ఎస్సి మహిళగా రిజర్వేషన్ రావడంతో తన భార్య గుల్లి విదిషారాణికి అవకాశం ఇవ్వాలని అన్నారు. నేను సాధారణ ఎలక్షన్స్ లో, మధ్యంతర ఎలక్షన్స్ లో పార్టీ కోసం పార్టీ జెండాను మోసుకుంటూ టిఆర్ఎస్ పార్టీ కోసం ఎల్లావేళలా కష్టపడడం జరిగిందని అన్నారు. రానున్న రోజులలో మరింత కష్టపడుతూ ఎల్లప్పుడు ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉండి అవకాశం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు చిన్నాల శ్రీకాంత్, దేవునూరి వినయ్, వినీత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓదెల మండల సర్వసభ్య సమావేశం

## - పలు అంశాలపై చర్చించి సమావేశంలో తీర్మానం

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి కునారపు రేణుక దేవి అధ్యక్షతన నిర్వహించారు. వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు నివేదికలు చదివిన అంశాలపై చర్చించి వారు చేసే పనులు మెరుగుపడాలని ఎంపిపి రేణుక సూచించారు. ఈ సందర్భంగా ఏఈవో సంధ్య మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో పెద్దపల్లి జిల్లాలో 9000 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు చేయాలన్నారు. ఒక ఎకరానికి 57 మొక్కలకు సబ్సిడీ కింద 1100 రూపాయలు కట్టాలన్నారు. దీనిని రైతులు పెద్ద మొత్తంలో సాగు చేసి లాభం పొందాలన్నారు. అదే విధంగా రెండవ విడత గొర్ల పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారులకు స్థానికంగా ఉండే గొర్లనే ఇవ్వాలని ఎంపిటిసిలు కోరారు. మండల ప్రజా పరిషత్ కు వివిధ గ్రాండ్ల నుండి వచ్చిన డబ్బులను గ్రామాలలో కేటా యించిన పనులు పెండింగ్ లేకుండా పూర్తి చేయాని అన్నారు. గర్భిణీ స్త్రీలు ఎక్కువ శాతం మండలంలో ఉన్న ప్రభుత్వ ఆసు పత్రులలో డెలివరీ అయ్యేలా చూడాలని, కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయితీలకు రేషన్ బియ్యాన్ని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఆ గ్రామంలో ఇచ్చే విధంగా ఏర్పాటు చేయాలని అన్నారు. హాస్టల్ విద్యార్థుకు మెస్ చార్జీలు పెంచేలా చూడాలని అధికారులు సూచించారు.మల్లన్న గుడి వద్ద నైట్ హోల్డింగ్ చేస్తూ వేముల వాడకు పొడిగించాలని జమ్మికుంటకు పోయే బస్సులు వయా ఓదెల నుండి పోయేలా చూడాలని, మిషన్ భగీరథ నుండి వచ్చే మంచినీళ్ళు అన్ని గ్రామాలలో అందరికి వచ్చేలా చూడాలని సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో గంట రాములు యాదవ్, ఎంపిటిసి కారంగుల శ్రీనివాస్, తహశీల్దార్ కె. రమేష్, ఎంపిడివో జి. సత్తయ్య, ఎంపిటిసిలు జీల తిరుపతి, రాగిడి రవీందర్ రెడ్డి, బోడకుంట లక్ష్మి, ఐరెడ్డి సరోజన, తిప్పారపు శారద, నోముల పద్మావతి, సర్పంచులు గుండేటి మధు యాదవ్, మ్యాడగోని భాగ్యమ్మ, కో ఆప్షన్ సభ్యులు ఎండి. సాహిద్ అలీ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఫోటో ఎక్స్పోను విజయవంతం చేయాలి

### - ఫోటోగ్రాఫర్ల మండల అధ్యక్షులు రాజుగౌడ్

హుజూరాబాద్, ప్రభాతవార్త :



ఈ నెల 18,19,20 తేదీలలో హైదరాబాద్‌లో జరిగే ఫోటో ఎక్స్ పోను విజయవంతం చేయాలని హుజూరాబాద్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు మాచర్ల రాజుగౌడ్ కోరారు. స్థానిక టిఆర్ఎస్ పార్టీ కార్యాలయ ఆవరణలో ఫోటో ఎక్స్ పో పోస్టర్‌ను అవిష్కరించారు. హైదరాబాద్‌లోని ఎల్బీనగర్‌లో మూడు రోజులు జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం జరిగే ఎక్స్ పోలో నికాన్, కెనాన్, సోని కెమెరా లాంటి సంస్థల నుండి కొత్త కెమెరాలు లాంచ్ చేయడం ప్రతి సంవత్సరం జరుగుతుందని తెలిపారు. ఫోటో గ్రాఫర్లకు సంబంధించినటువంటి ఆడ్వాన్స్డ్ కెమెరాలను ప్రతి సంవత్సరం ఎక్స్ పోలో లాంచ్ చేస్తారని ఆయన తెలిపారు. ఈ ఎక్స్ పో హుజూరాబాద్ మండలం నుండి సుమారు 50 మంది ఫోటోగ్రాఫర్లు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎండి యాకూబ్ అలీ, కోశాధికారి తలకొక్కుల హరిప్రసాద్, ఉపాధ్యక్షులు శ్రీశైలం, రాజేష్, జిల్లా భాద్యుడు వెంకటయ్య, దూలం చిరంజీవి, రమేష్, సుధాకర్, కిరణ్ పాల్గొన్నారు.

## మహాసభను విజయవంతం చేయండి

### : సిఐటియు

హుజూరాబాద్, ప్రభాతవార్త :




ఈ నెల 4న హన్మకొండలో మున్సిపల్ ఉద్యోగులు, కార్మికుల 4వ మహాసభను విజయవంతం చేయాలని హుజూరాబాద్ సిఐటియు హుజూరాబాద్ కమిటి యూనియన్ అధ్యక్షులు ఎండి అజ్జు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో మహాసభ పోస్టర్‌ను అవిష్కరించారు. పర్మినెంటు, ఉద్యోగ భద్రత, డబుల్ బెడ్ రూం ఇళ్ళు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇస్తున్నట్లుగానే వేతనం రూ. 2100ల పెంపుకై హన్మకొండలో రాష్ట్ర 4వ మహాసభ జరపడం జరుగుతుంది. అలాగే వెయ్యి స్తంబల గుడి నుండి పబ్లీక్ గార్డెన్స్ వరకు ర్యాలీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి తూముల కుమారస్వామి, ఉపాధ్యక్షులు సరోజన, గొట్టం రాజమౌళి, కోశాధికారి రొంటాల రాజేశ్వరి, ప్రచార కార్యదర్శి బొరగాల కుమారస్వామి, సహాయ కార్యదర్శి జెల్ల రాజేష్, సభ్యులు నర్సయ్య, కుమార్, సతీష్, రామగిరి సులోచన, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.




## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే దాసరి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రానికి చెందిన పిట్టల తిరుపతికి 25వేల సిఎం ఆర్ఎఫ్ చెక్కును పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి చెక్కును పిట్టల తిరుపతికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నిరుపేదలకు ఆరోగ్య విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారికి సిఎం కేసీఆర్ అండగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ... చెక్కు రావడానికి సహకరించిన ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డికి టిఆర్ఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పందెన నర్సింగం లు పాల్గొన్నారు.

## వినికిడి లోపం ఉన్న దివ్యాంగ నిరుద్యోగులకు ఉచిత ఉపాధీ శిక్షణ

జమ్మికుంట, ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా పరిధిలోని దివ్యాంగులు వినికిడి లోపం ఉన్న నిరుద్యోగులకు 45 రోజుల పాటు ఉచిత ఉపాధీ శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రాజెక్టు కో ఆర్డినేటర్ శ్రీనివాస్ తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణులైన వారికి ఎంసీ ఆఫీస్, స్పోకెన్ ఇంగ్లీష్, కస్టమర్ రిలేషన్ షిప్స్, సేల్స్ కోర్సులలో శిక్షణ ఇచ్చి ఉపాధీ కల్పిస్తామని పేర్కొన్నారు. వసతి సౌకర్యం ఉంటుందని తెలిపారు. ఈనెల 19 లోపు 8008849023, 8074819404 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## శాంతి భద్రతల పరిరక్షణకే కార్డన్ సెర్చ్

### - లాండ్ అర్డర్ ఆడిషనల్ డిసిపి శ్రీనివాస్

హుజూరాబాద్, ప్రభాతవార్త :



శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కార్డెన్స్ సెర్చ్ నిర్వహిస్తున్నామని ఆడిషనల్ డిసిపి లా అండ్ అర్డర్ శ్రీనివాస్ అన్నారు. పోలీస్ కమిషనర్ సత్యనారాయణ అదేశాల మేరకు మంగళవారం తెల్లవారు జామున హుజూరాబాద్ పట్టణంలో లాండ్ అర్డర్ ఆడిషనల్ డిసిపి శ్రీనివాస్ అధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. బుడగ జంగాల కాలనీ, గాంధీనగర్, కాకతీయ కాలనీలలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఉదయం 5 గంటల నుండి 7 గంటల వరకు పోలీసు బలగాలను కాలనీ మోహరించారు. ఇంటింటా సోదాలు నిర్వహించారు. పోలీస్ బృందాల అలజడితో ఒక్కసారిగా ప్రజలు ఉలిక్కిపడ్డారు. ద్విచక్ర వాహన పత్రాలు, అధార్ కార్డులను పరిశీలించారు. కార్డెన్ సెర్చ్‌లో భాగంగా కాలనీ ఎలాంటి అనుమతి పత్రాలు లేని 150 ద్విచక్ర వాహానాలను గుర్తించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో లాండ్ అర్డర్ ఆడిషనల్ డిసిపి మాట్లాడుతూ... ప్రజలకు భద్రత కల్పించడంలో కార్డెన్ సెర్చ్ ఒక భాగమని, ప్రజల సంక్షేమం, రక్షణ కోసమే పోలీసులు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలు సాగించే అవకాశం లేకుండా నిఘా ఏర్పాటు చేసి, చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు భద్రత కల్పించాలని, ప్రజలకు పలు రకాల పోలీస్ ఆప్‌లను, సిసి కెమెరాలపై అవగాహన కల్పించాలని కరీంనగర్ సిపి అదేశాల మేరకు కార్డన్ సెర్చ్ నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

# ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త : నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని ప్రతిఒక్కరు ఆ దిశగా దృష్టిసారించాలని,భగవత్ సేవాతో పాటు గో సేవా చేసుకోవాలని ప్రముఖ పండితులు నంబి నృసింహ చార్యులు అన్నారు.మంగళవారం జగిత్యాల పట్టణంలోని శ్రీవేణుగోపాల స్వామి దేవాలయంలో ఏకదశాహ్నిక ఏక కుండాత్మక శ్రీలక్ష్మి నారాయణ సుదర్శన యాగం 6వ రోజు కొనసాగింది.లోక కళ్యాణార్థం నిర్వహిస్తున్న సుదర్శన యాగం పూర్ణావతి నిర్వహించారు.ఈ కార్యక్రమం ఈ నెల



21 వరకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సాయంత్రం 6 గంటల నుండి 9 గంటల వరకు వేద మంత్రోచ్ఛరణలతో దేవాలయంలో కార్యక్రమాలు కొనసాగుతున్నట్లు ఆలయ నిర్వహకులు పేర్కొన్నారు. యాగం తిలకించేందుకు వచ్చిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్ర మంలో నంబి విజయ పార్థ సారథి, నంబి రాంగోపాలచార్యులు, నంబి మధు సూదన చార్యులు,నంబి విష్ణు స్వామి,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులను పరిశీలించిన కమీషనర్

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



పారిశుధ్య పనులను ఉదయం మున్సిపల్ కమీషనర్ కొండ్ర నరసింహా శ్రీరాంనగర్ కాలనీ పలువార్డుల్లో పరిశీలించారు. ఈ సంద ర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రతివార్డులో వీధుల వెంట పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెత్తను బయట పారమేయకుండా కాలనీలోకి వచ్చే ట్రాలీలకు ఇవ్వాలని వార్డు ప్రజలకు సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వ్యర్థాలను నిషేదించాలని ఆదేశించారు. పట్టణంలోని కమ్యూనిటీ టాయిలేట్స్‌ని ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రతీరోజు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సంబంధిత కాంట్రాక్టర్‌లను హెచ్చరించారు.మున్సిపల్ కమీషనర్‌తో పాటు శానిటేషన్ సిబ్బంది శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ భవననిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

మంథని - ప్రభాతవార్త



మంథని మున్సిపల్‌పరిధిలోని బోయినిపేటలో ఎమ్మెల్యే నిదుల నుండి రూ.10లక్షలతో కమ్యూనిటీ భవనాన్ని మంజూరుచేయగా మంగళ వారం భవననిర్మాణ పనులను ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతప్రజలకు ఉపయోగ పడే కమ్యూనిటీ భవనాన్ని నాణ్యతతో నిర్మించి త్వరగా పూర్తి అయ్యేవిధంగా చూడాలని ఆయన అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు పోలు శివ, గుండా రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, తోకల మల్లేశ్ తదితరులు ఉన్నారు.

## శ్రీసత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాగిజావ

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం రామంచ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుచున్న నిరుపేద విద్యార్థుల ఆరోగ్యం కోసం కరీంనగర్ శ్రీసత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో 140మంది విద్యార్థులకు గాను రాగిజావ వితరణ చేశారు. ఈ విద్యా సంవత్సరం ముగింపు వరకు ప్రతి నెల రాగిజావ వస్తు సామాగ్రిని అందజేయడం జరుగుతుందని, పాఠశాల ఆధ్వర్యంలో రాగిజావను తయారుచేసి విద్యార్థులకు అందించాలని ట్రస్ట్ నిర్వాహకులు కోరారు. ఈ సందర్భంగా మంగళవారం రోజున రామంచ గ్రామంలోని ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు రాగిజావను అందజేసినట్లు సర్పంచ్ గుంటి మాధవి, ప్రధానోపాధ్యాయురాలు ఆర్ విజయలక్ష్మి తెలిపారు. విద్యార్థులు నిత్యం పాఠశాలకు రావాలని, ఇట్టి అవకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని ఇరు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఒంటెల కిషన్‌రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, ట్రస్ట్ నిర్వాహకులు, ఎస్ఎంసీ చైర్మన్లు సంపత్, ఆంజనేయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శిశు మందిర్ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలోని శ్రీ సర్వసతీ శిశు మందిర్ 1996-97 విద్యా సంవత్సరంకు చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు గత 25 సంవత్సరాల క్రింద తాము పదవ తరగతి చదువుకున్నప్పుడు ఉన్న బాల్య మిత్రులందరినీ సామాజిక మాధ్యమాల ద్వారా కలుసుకొని పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి శ్రీకారం చుట్టారు.స్థానికంగా ఉండే పలువురు విద్యార్థులు బాల్య మిత్రలందరి ఫోన్‌నెంబర్‌లు సమీకరించి అందరు సంఘటితమై పాఠశాలలో గడిపిన బాల్యం నాటి మధురస్మృతులను గుర్తు చేసుకున్నారు.జీవితంలో స్థిరపడిన వారంతా తమ కుటుంబాల నేపథ్యాలను ఒకరికి ఒకరు పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా ఆనాటి ప్రధానోపాధ్యాయులు సిరిసిల్ల రాజేంద్రశర్మను గురువందనం పేరిట సంప్రదాయ బద్ధంగా ఘనంగా సత్కరించి పాఠశాలతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు,గేమ్స్ మొదలైన వాటితో పూర్వ విద్యార్థులంతా ఉల్లాసంగా గడిపారు.

## విద్యార్థులకు ఖర్చీఫ్‌ల పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త.



మండలంలోని అడవీ శ్రీరాంపూర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సీజనల్ అంటు వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు విద్యార్థులకు ఖర్చీఫ్‌లను మంగళవారం అందజేశారు. ఖర్చీఫ్‌లను సర్పంచ్ తుంగాని సమ్మయ్య యాదవ్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ పాంచాల చక్రపాణి, ఆకోజు రమేష్, భూపల్లి మొగిలి తదితరులున్నారు.

## నటశేకర కృష్ణ మృతి తెలుగు చిత్ర పరిశ్రమకు తీరనిలోటు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త : తెలుగు చిత్రరంగంలో దాదాపు 350 చిత్రాలలో నటించి,తెలుగు ప్రేక్షకులకు కలర్ సినిమాను పరిచయం చేసిన మహానటుడు, పద్మశ్రీ,పద్మభూషణ్ కృష్ణ మృతి తెలుగు చిత్ర పరిశ్రమకు తీరనిలోటు అని కళాశ్రీ ఆర్ట్ థియేటర్స్ అధినేత గుండేటి రాజు పేర్కొన్నారు.మంగళవారం కృష్ణ మృతి పట్ల జగిత్యాల పట్టణ కళా సంస్థల ప్రతినిధులు ఎలిగేటి రాజేంద్రప్రసాద్,గొల్లపల్లి శ్రీరాముల గౌడ్,మచ్చ రవీంధర్,ఎలుగందుల రవి,గాయకుడు అభి,బండారి వెంకటేశ్వర్లు,బద్రి శ్రీరాములు తదితరులు సంతాపం వెలిబుచ్చారు.

## సినీ హీరో కృష్ణకు ఘన నివాళులు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



సినీ హీరో కృష్ణ నిన్న గుండెపోటుతో హైదరాబాద్ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. ఆయన మృతికి సంతాపం తెలుపుతూ పట్టణంలోని స్థానిక అంబేడ్కర్ చౌరస్తా వద్ద మహేష్‌బాబు యువసేనా పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోట సురేందర్ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పఠానికి పూలమాలలు వేసి పలువురు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు పారుపల్లి గణపతి, కృష్ణ ప్రజాశక్తి మండల అధ్యక్షుడు వడ్లూరి శ్రీనివాస్, రమేష్, శ్రీనివాస్, సత్తన్న, నారాయణ, నరసింహారెడ్డి, నాంపల్లి తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా పీర్ మహమ్మద్

వేములవాడ, ప్రభాతవార్త : వేములవాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా పీర్ మహమ్మద్‌ను మూడవసారి సైతం నియమిస్తున్నట్లుగా ఎమ్మెల్యే రమేష్‌బాబు ప్రకటించారు. ఈ సందర్భంగా మూడవసారి సైతం మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవిని ఇచ్చినందుకు స్థానిక ఎమ్మెల్యే రమేష్‌బాబుకు పీర్ మహమ్మద్ కృతజ్ఞతలు తెలిపారు.

## అంతర్జాతీయ కరాటేపోటీల్లో మంథని విద్యార్థుల ప్రతిభ

మంథని రూరల్ - ప్రభాతవార్త

రాష్ట్ర రాజధానిలో నిర్వహించిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో మంథనికి చెందిన జపాన్ షిటోరియా కరాటే అకాడమి విద్యార్థులు అత్యంత ప్రతిభ కనభర్చి విజేతలుగా నిలిచారని శిక్షకుడు కావేటి సమ్మయ్య తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో నిర్వహించిన అంతర్జాతీయ కరాటేపోటీల్లో బ్లాక్‌బెల్టు, బ్రౌన్‌బెల్టు, అదేవిదంగా ఆల్ కలర్‌బెల్టుల విభాగంలో అత్యంత ప్రతిభ కనభర్చిన విద్యార్థులు పలుపతకాలను సాధించారని కోచ్ తెలిపారు. ఈ పోటీల్లో 18మంది విద్యార్థులు పాల్గొనగా 10మంది విద్యార్థులు గెలుపొందారు. వీరిలో బంగారు పతకం సాధించిన వారిలో ఎం.హాసిని, శ్వేతనందన, హార్షిణి, సంతోష్ ఉండగా వెండి పతకాలు సాదించిన వారిలో భవాని, రేవతి అదేవిధంగా కాంస్య పతకాలు సాధించిన వారిలో సాయివతన్, జశ్వంత్, అశ్విన్‌బాబు, రన్‌విత్‌రానా ఉన్నారు. పతకాలు సాధించిన విదాయర్థులను రాష్ట్ర అద్యక్షుడు పి.పాపయ్య, వర్కింగ్ ప్రసిడెంట్ గుంటుపల్లి సమ్మయ్య, ఇన్స్‌ట్రక్టర్ నాగెల్లి రాకేశ్‌లు



మెటుపల్లి వార్త

## మంత్రిని, ప్రణాళిక వైస్‌చైర్మెన్‌ను కలిసిన
# మార్కెట్ పాలకవర్గం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్‌గా నియమితులైన గడ్డం చుక్కారెడ్డి పాలకవర్గం హైద్రాబాద్‌మినిస్టర్ కాలనీలో బిసి సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళిక సంఘం వైస్ చైర్మెన్ బోయినిపల్లి వినోద్‌కుమార్‌ను మార్యదపూర్వకంగా కలిసి పూలమొక్క ఇచ్చి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్, ప్లానింగ్‌కమిటి వైస్ చైర్మెన్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ చొప్పదండి వ్యవసాయ మార్కెట్‌ను జిల్లాలో అభివృద్దిలో తీసుకుపోవాలని అంతేకాక రైతులందరికి సేవలు అందించాలని ముఖ్యంగా పార్టీని ముందుకు తీసుకురావాలిన కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్, టిఆర్ఎస్‌పార్టీ మండల అద్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మెన్ చీకట్ల రాజశేఖర్, మాజీ మండల అద్యక్షులు బందారపు అజయ్‌కుమార్ గౌడ్, జిల్లా గౌడ సంఘం అద్యక్షులు తాల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్‌లు గుంట రవి, పెద్ది శంకర్, సురేష్, కొత్తూరు రాజేందర్, ఏలేటి తిరుపతి రెడ్డి, తొట్ల తిరుపతి, ఎంపిటిసి సునంద గట్టయ్య, నాయకులు సదాశివరెడ్డి, గండ్లలక్ష్మణ్, మార్కెట్ కమిటి డైరెక్టర్స్ స్వామి రెడ్డి, రాజమల్లయ్య, గండ్ల శ్రీనివాస్, ఆనందం, మల్లేశం,మధు, భూమయ్య, మధు, తిరుపతి, మారం యువరాజ్, నాయకులు పాల్గోన్నారు.

## మెడికల్ కాలేజి ప్రారంభంతో జగిత్యాల జిల్లా
## ప్రాంత ప్రజల దశాబ్దాల కల నెరవేరింది
### -సిఎం కెసిఆర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్‌రావును



హైదరాబాద్‌లో టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్‌రావు మంగళవారం కలిసి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో
# మానసిన వైద్య శిబిరం

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మానసిక వ్యాధులకు సంబంధించిన వైద్య శిబిరాన్ని మంగళవారం వై.వనజ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇట్టి శిబిరంలో మానసిక వ్యాధితో బాధ పడుతున్న 24మందికి చికిత్స చేసి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ప్రతి నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మూడవ మంగళవారం ఇట్టి శిబిరాని ్న నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో డా.అరుణ్‌కుమార్ మానసిక వాద్యధుల నిపుణులు చికిత్స అందిస్తారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయభాస్కర్, శ్రీనివాస్, వెంకటేశం, ఉదయ్‌ప్రసాద్, రాజేంధర్, ఉషా, నరేష్, లక్ష్మణ్, లలిత, ఆశాలు పాల్గొన్నారు.

# ఫిర్యాదులు చేస్తేనే చర్యలా...?

### -విధులు విస్మరిస్తున్న ఎక్సైజ్ శాఖ

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ఫిర్యాదు చేస్తేనే చర్యలు అంటే అవునన్నట్లుగా ఉంది ఎక్సైజ్ శాఖ అధికారుల తీరు. ఇందుకు నిదర్శనం గత ఆదివారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో నాటు సారా తయారీదారున్ని, అలాగే మండల కేంద్రంలోని ఓ కిరాణ దుకాణంలో నాటు సారాయి తయారీకి వినియోగించే బెల్లం, పట్టికను స్వాధీన పరుచుకుని ఇరువురిపై కేసు నమోదు చేశారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఇన్ని రోజులు అధికారులకు వీటి సమాచారమే లేకపోవడం వెనుక అంతర్యం ఏమిటన్నది ఆ శాఖ ఆధికారులకే ఎరుక. మెట్‌పల్లి ఎక్సైజ్ కార్యాలయంలో సిఐ రాధకు గతవారం రోజుల క్రితం తెలంగాణ రాష్ట్ర గీతా కార్మిక సేవా సమితి ఆధ్వర్యంలో సమితి సభ్యులు ఇబ్రహీంపట్నం మండలంలో నాటుసారా బెల్ట్ దుకాణాల వల్ల గీతా కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారాని ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన ఆదికారులు దాడులు నిర్వహించి ఇరువురిపై కేసు నమోదు చేశారు. సర్కిల్ పరిధిలో నాటుసారా తయారు చేసిన, నాటుసారా తయారీకి వినియోగించే బెల్లం, పటిక అమ్మకాలు జరిపిన, బెల్టు దుకాణాలు నిర్వహించిన చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పత్రికాముఖంగా సిఐ హెచ్చరించారు. అలాగే ఇబ్రహీం పట్నం మండలం నుంచి ఫిర్యాదు చేశారు కాబట్టి మెట్‌పల్లి సర్కిల్ పరిధిలో ఉన్న మిగతా నాలుగు మండలాలు వదిలి ఒక ఇబ్రహీంపట్నం మండలంపై దాడులు నిర్వహించి చేతులు దులుపుకున్నారు అనే విమర్శలు వినిపిస్తున్నాయి. బెల్టు దుకాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్న ఆధికారులకు ఒక్కొక్క గ్రామంలో రెండు నుంచి మూడు బెల్టు దుకా ణాలు ఉన్న వారికి కనిపించకపోవడం వెనుక అంతర్యం ఏమిటి అనేది బహిరంగ రహస్యం. శాఖ ఉన్నతాధికారులు కలుగజేసుకుని సర్కిల్ పరిధిలో గల నాటు సారాయి, బెల్టు దుకాణాలపై చర్యలు తీసుకుని గీతా కార్మికులకు ఆధారమైన కుల వృత్తిపై ఆధారపడే గీతాకార్మికులకు అండగా నిలవాలని ఆ సంఘం సభ్యులు కోరుకుంటున్నారు.

## చిత్రపరిశ్రమకు సూపర్ స్టార్ కృష్ణ
# మృతి తీరని లోటు
### -సినీ నిర్మాత భరత్‌కుమార్ అంకతి

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



తెలుగు చలన చిత్ర పరిశ్రమకు సూపర్ స్టార్ కృష్ణ మృతి తీరని లోటని పడిపోయా నీమాయలో సినీ నిర్మాత భరత్‌కుమార్ అంకతి తెలిపారు. మంగళవారం మండలంలోని వేములకుర్తి గ్రామంలో సినీ హీరో కృష్ణ చిత్రపటం ఏర్పాటు చేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సినీ నిర్మాత భరత్‌కుమార్ మాట్లాడుతూ చలన చిత్రపరిశ్రమలో అనేక చిత్రాలలో నటించి తనదైన శైలిలో గుర్తింపు పొంది ప్రతి ఒక్కరి మనుసులో చిరస్థాయిగా నిలిచారాని ఆయన మృతి తీరనిలోటని తెలిపారు. ఈ కార్యక్రమంలో నటులు రాధారపు ప్రభాకర్, రాధారపు దేవదాస్, ఆరె నరేంధర్, పుప్పాల నాగేష్, సందుపట్ల వేణు, మొగిలి ప్రభుదాస్, ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు ఆరె నరేంధర్, రాదారపు నితిన్, అన్నారపు శ్రీకాంత్, యువకులు పాల్గొన్నారు.

## చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ గోడ పత్రిక ఆవిష్కరణ

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ గోడ పత్రికను మెట్‌పల్లి ఆర్డీఒ వినోద్‌కుమార్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీఒ మాట్లాడుతూ చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం వల్ల విద్యార్థులకు శాస్త్రీయ అవగాహన పెంపొందుతుందని తెలిపారు. అనంతరం జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు తులసి ఆగమయ్య మాట్లాడుతూ చెక్‌ముఖి ప్రతిభా పరీక్ష ప్రతి సంవత్సరం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదివే 8,9,10విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్ మీడియంలలో నిర్వహిస్తామని తెలిపారు. ఇట్టి పరీక్షతో విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన, సైన్స్‌పట్ల అభిరుచి, పరీక్షలు అంటే భయం పోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంగనబట్ల రవీంధర్,, రాంచందర్ రావు, రఘుపతిరావు, బొమ్మెన చిన్నయ్య, మ్యాకల చంద్రశేఖర్, గన్నారపు నర్సింహచారి, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కోరుట్ల నియోజకవర్గ కన్వీనర్‌గా
# సుఖేందర్‌గౌడ్

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



బిజెపి కోరుట్ల నియోజకవర్గ కన్వీనర్‌గా పట్టణానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్ నియమకమయ్యారు. ఇట్టి నియమక ఉత్తర్వులను బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మంగళవారం జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమకమైన సుఖేందర్‌గౌడ్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, తన నియమకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కు, ఎంపి అర్వింద్ ధర్మపురికి, జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
### -ప్రైవేట్ ఆసుపత్రుల సంఘం అధ్యక్షుడు డా.బెజ్జారపు శ్రీనివాస్

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రైవేట్ ఆసుపత్రుల సంఘం అధ్యక్షుడు డా.బెజా ్జరపు శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం పట్టణంలో మెట్‌పల్లి ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డా.శ్రీనివాస్ మాట్లాడుతూ శీతాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ప్రజలు, చిన్నపిల్లలు, వృద్ధులు చలి తీవ్రతను గమనించి రాత్రి వేళల్లో బయటకు రాకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఇట్టి చలితీవ్రతతో గుండెపోటు వచ్చే అవకాశం ఉందని సంబంధిత ప్రజలు వైద్యులు సూచనలు తీసుకుని తగు నియమాలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు సునిత్‌రావు, ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి, దయాకర్, ఓంకారి, నాగేష్, రాము, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## సరైన పత్రాలు లేని
# వాహనాలకు ఫైన్

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మెట్‌పల్లి ఆర్టీసి డిపో పరిధిలోని జగిత్యాల, ఖానాపూర్ రూట్‌లో కోరుట్ల రవాణా శాఖ అధికారి రంజిత్ మంగళవారం స్పెషల్ డ్రైవ్ నిర్వ హించారు. ఈ సందర్భంగా పలు వాహనాలను తనిఖీ చేసి సరైన పత్రాలు, ఫిటినెస్ లేని 12 వాహనాలకు జరిమానా విధించారు. ఇట్టి తనిఖిల్లో ఆర్డీసి హెడ్ కానిస్టేబుల్ ఆగయ్య, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రమేష్, డిఎంఈ ఉపేంధర్, సిఆర్సి సురేష్, శేఖర్‌లు పాల్గొన్నారు.

# జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ వైద్య సేవలు

## జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ ఆరుణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

జిల్లా ప్రజలకు జిల్లా ఆసుపత్రిలో కార్పొరేట్ వైద్య సేవలు అందించడం జరుగుతుందని జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ ఆరుణ అన్నారు. మంగళవారం జిల్లా ఆసుపత్రిలో డెవలప్మెంట్ కమిటి చైర్మన్ జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ న్యాలకొండ అరుణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రిలో డెంగ్యూ, మలేరియా, టైపాయిడ్ వ్యాధుల చికిత్సకు మందులు డాక్టర్లు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. సిఎం కేసిఆర్ మార్గా నిర్ధేశంలో పల్లె ప్రజలకు వైద్య సేవలు అందిచాలనే లక్ష్యంతో జర్వ సర్వే ఇంటింటికి వెళ్లి మందులు అందించ



డం జరి గింద న్నారు. కరోనా లక్షణాలు, సీజనల్ వ్యాధుల లక్షణాలు ఒకే విధంగా ఉంటాయని అన్నారు. ఖచ్చి తంగా పరిక్షలు నిర్వహించి నిర్ధారణ చేసుకోవాలని వైద్యులకు సూచించారు. గర్భిణిల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ద వహించాలని అన్నారు. జబ్బుల బారిన పడిన వారిని గుర్తించడంతో పాటు చికిత్స అందించాలని అన్నారు. జిల్ల ఆసుపత్రికి మంత్రి ప్రతిష్టత్మకంగా తీసుకోని అవసరమైన వైద్యులను తీసుక రావడం జరి గింద న్నారు. కార్పొరేట్ తరహాలో ప్రజలకు వైద్య సేవలు అందించడం జరు గుతుందని తెలిపారు. గ్రామలలో అధునాతన వైద్య సదుపాయలు అందేల ప్రాథమిక ఆరోగ్య కేంద్రలకు వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమా వేశంలో అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, ఖీమ్యానాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, ఆసుపత్రి సూపరిండేంట్ మురళీధర్ రావు, జడ్పిటిసి మీనయ్య, కళావతి, సురేష్, ఎంపిపి బూర వజ్రవ్వ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నాణ్యతతో పనులను వెగవంతంగా పూర్తి చేయాలి

## మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



సిరిసిల్ల మొదటి బైపాస్ విస్తిరణ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ నాణ్యతతో పనులను పూర్తి చేయాలని అర్ఆండ్‌బి అధికారలకు సూచించారు. వాహనదారులకు ఇబ్బందులు కల్గుకుండా ప్రమాద, రోడ్డు వైడింగ్ పనుల సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, అర్అండ్‌బి అధికారులు పాల్గొన్నారు.

# రాజాసింగ్ ప్రాణాలకు రాష్ట ప్రభుత్వానిదే బాధ్యత

## -బిజేపి కిసాన్‌మోర్చా రాష్ట ఉపాధ్యాక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త:



బిజేపి శాసన సభ పక్ష నాయకుడు రాజాసింగ్‌కు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన భద్రతలో పూర్తిగా వైపల్యం చెందిందని బిజేప కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాద్యాక్షులు ఎంపిటిసి ఫోరం అద్య క్షులు సింగిరెడ్డిక్రిష్ణారెడ్డి ఆరోపించారు. మంగళ వారం విలేకరులతో మాట్లాడుతూ హైద్రాబాద్ పాతబస్తిలో హిందువులకు అండగా నిలబడుతు మజ్లిస్ మాఫియాను ఎదిరించిన రాజాసింగ్ ప్రాణాలకు తీవ్రవాద ముప్పు పొంచి ఉందని అన్నారు. ఎలాంటి తీవ్రవాదుల హెచ్చరికలు లేనిమంత్రులకు అవినీతి పరుదు ఉద్యోగాల కుంబకోణాలకు పాల్పడిన రామగుండం ఎమ్మెల్యేకు భద్రత పెంచిన కెటిఆర్ హిందూ ధర్మం పరిరక్షణకు గోరక్షనకు పోరాడుతున్న రాజాసింగ్‌కు ప్రభుత్వం హాని తలపెడుతున్న తీరును ప్రజలు గమనించాలని ఆయనవిజ్ఞప్తి చేశారు. రాజాసింగ్‌కు కేటాయించిన వాహానాన్ని మార్చి పైలెట్ ఎస్కార్ట్ ఏర్పాటు చేయాలని భద్రత సిబ్బందని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్లాపూర్ ఎంపిటిసి బత్తుల లక్ష్మినారాయణ, బిజేపి కిసాన్‌మోర్చా మండల అద్యక్షులు కొలిమికుంట ఎంపిటిసి తోట కోటేష్ పాల్గోన్నారు.

# సైబర్ నేరలపై కెనరా బ్యాంక్ కళాజాత

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



సైబర్ నేరలపై కెనరా బ్యాంక్ అధ్వర్యంలో కళజాత ప్రదర్శన మంగళవారం బ్యాంక్ మేనేజర్ వంకయల రాజ్‌కుమార్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజరల్ మాట్లాడుతూ సైబర్ నేరలపై ప్రతి ఒక్కరు అవగాహన కల్గింయిడాలని అన్నారు. బ్యాంక్ ఖాతదారులను ఎలాంటి ఫోన్ కాల్స్‌లను నమ్మకుడదని అన్నారు. సంబందిత బ్యాంక్‌లో సమాచారం తెలసుకోవాలని ఎలాంటి వాటికి స్పందించకుడదని సూచించారు. ఓటిపి మెసేజ్‌లను ఎవరికి తెలియజేకుడదని అన్నారు. జాతీయ సమగ్ర అవగాహన కార్యక్రమం ద్వారా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అదేశాలతో ఎంవి రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళజాత ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సైబర్ మోసలపై టోల్ ఫ్రీ నెంబర్ 1930, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా టోల్ ఫ్రీ నెంబర్ 14448 ఫోన్ చేసి తెలసుకోవాలని అన్నారు. కళజాత ప్రదర్శనతో ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దిలీప్, శ్రావణి, అశోక్, వనిత, వేణు, కళాజాత సిబ్బంది చిరంజీవి, విజయ్, మహేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కేజిబివి, యుఆర్ఎస్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

## టిపిటిఎఫ్ రాష్ట ఉపాధ్యక్షుడు పాతూరి మహేందర్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



కేజిబివి, యుఆర్ఎస్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాతురి మహేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కేజిబివి, యుఆర్ఎస్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రం కస్తూర్బా మరియు అర్బన్ రెసిడెన్షియల్ ఉపాధ్యాయిల సమస్యల పరిష్కరించాలని మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో టిపిటిఎఫ్ మూడు దశల పోరాటానికి పిలుపునిచ్చారని అన్నారు. సమగ్ర శిక్ష పథకం క్రింద పని చేస్తున్న ఉద్యోగుల్ని తమిళనాడు, త్రిపుర వంటి రాష్ట్రలలో క్రమబద్దీకరించారని తెలంగాణలో ప్రభుత్వం వెంటనే సేవలని క్రమబద్ధికరించాలని అన్నారు. సమాన పనికి సమాన వేతనం అందించాలని అన్నారు. ప్రత్యేక అధికారులకు ఆదర్శ పాఠశాలల నిర్వహణ బాధ్యతలను తోలగించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 26న జిల్లా స్థాయి డిసెంబర్ 3 రాష్ట్ర స్థాయిలో పోరాటం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దోర్నాల భూపల్‌రెడ్డి, మల్లారుపు పురుషోతం, మైలరాం తిరుపతి, కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.




# గోల్డ్ మెడల్ క్రీడాకారిని అభినందించిన జీయం టీవీ రావు

రామగిరి, నవంబర్15, ప్రభాతవార్త



సింగరేణి కంపెనీ స్థాయిలో నిర్వహించిన క్రీడాల్లో కోల్ ఇండియా స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన మహిళ క్రీడాకారిన్ని (ఉద్యోగిని) ఆర్జీ3 జీయం తన్నీరు వెంకటేశ్వరరావు మంగళవారం అభినందించారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలో ఫైనాన్స్ శాఖలో పని చేస్తున్న బాలసాని మమత ఇటీవలే సింగరేణి సంస్థ స్థాయిలో నిర్వహిచిన క్రీడాల్లో ప్రతిభను కనబర్చి, కోల్ ఇండియా లెవల్ ఈ నెల 6, 7తేదిల్లో జరిగిన క్రీడాల్లో ప్రతిభను కనబర్చి గోల్డ్ మెడల్ సాధించింది. ఈ క్రమంలో ఆర్జీ3 జీయం కార్యలయంలో జీయం తన్నీరు వెంకటేశ్వరరావు అమెను ప్రత్యేకంగా అభింనందించారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ ఏజీయం పి. శ్రీనివాసులు, పర్సనాల్ డిజీయం విలాస్ శ్రీనివాస్ పొద్దారు, డివైపిఎం కావూరి మారుతి, భూస వెంకటేశ్వర్లు, తదితరులున్నారు.

# యాసంగి సాగు ప్రారంభమై నెల రోజులు దాటిన రైతు బంధు ఊసేత్తని రాష్ట ప్రభుత్వం

ముత్తారం, ప్రభాతవార్త.

యాసంగి సాగు ప్రారంభమై నెల రోజులు దాటిన రైతు బంధు పథకంపై రాష్ట్ర ప్రభుత్వం ఊసేత్తడం లేదని బిజెపి ముత్తారం మండల శాఖ నాయకులు మడపోజు వెంకట్రాజం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పెట్టుబడి ఖర్చుల కోసం అవసరమవుతాయని రైతులు రైతు బంధు కోసం ఎదురు చూస్తుండగా, వ్యవసాయ శాఖ నుంచి కానీ, ఆర్థిక శాఖ నుంచి కానీ ఎలాంటి కదలిక కనిపించడం లేదని, దీంతో యాసంగి సీజన్‌కు రైతు బంధు నిధులు ఎప్పుడు విడుదల చేస్తారన్నది స్పష్టత లేకుండా పోయిందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో రైతు బంధు నిధులు వస్తే ఆసరాగా ఉంటుందని అన్నదాతలు ఆశగా ఎదురు చూస్తున్నారని, సిఎం కెసిఆర్ నుంచి గ్రీన్ సిగ్నల్ వస్తే ఆర్థిక వ్యవసాయ శాఖలు, ప్రక్రియలు ప్రారంభించే సూచనలు కనిపిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

# డయాబెటిస్‌పై అవగాహాన

చొప్పదండి ప్రభాతవార్త:



లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి ఆద్వర్యంలో పూర్వ జిల్లా గవర్నర్ లయన్ టివిరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ వద్ద డయాబెటిస్‌పై అవగాహాన కల్పించారు. అనంతరం డయాబెటిస్‌పై అవగాహన కరపత్రాలు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి అద్యక్షులు నలుమాచు సుధాకర్, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ పెద్ది లక్ష్మికాంతం, పట్టణ ప్రజలు పాల్గోన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

ఎలిగేడు, ప్రభాతవార్త :

ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి స్కీము ఎంతో ఉపయోగమని జూలపల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు లక్ష్మీనరసయ్య అన్నారు. మంగళవారం దాసరి మనోహర్‌రెడ్డి ఆదేశాల మేరకు పెద్దాపూర్ గ్రామానికి చెందిన పల్లె రాజు కూతురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్లేపల్లి లింగయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ ఉయ్యాల వెంకటేష్, టిఆర్ఎస్ మాజీ మండలల అధ్యక్షుడు కృష్ణమూర్తి, శ్రీనివాసులు వారి తల్లిదండ్రులు ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# రెండు గ్రామాల్లో తెరాసా గ్రామ మహిళా కమిటీ ఎన్నిక



**ముత్తారం, ప్రభాతవార్త.**

ముత్తారం మండలంలోని మచ్చుపేట, ఓడేడు గ్రామాల్లో తెరాసా పార్టీ గ్రామ మహిళా కమిటీ ఎన్నిక మంగళవారం జరిగింది. జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాలతో తెరాసా ముత్తారం మండల మహిళా అధ్యక్షురాలు పప్పు స్వరూప ఆధ్వర్యంలో ఈ ఎన్నిక చేపట్టారు. మచ్చుపేటలో సర్పంచ్ మేడగోని సతీష్ సమక్షంలో, ఓడేడులో సర్పంచ్ సిరికొండ బక్కారావు సమక్షంలో ఈ కమిటీలను వేశారు. మచ్చుపేట అధ్యక్షురాలుగా చిలువేరి సరిత, ఉపాధ్యక్షురాలుగా బోడకుంటి రమాదేవి, ప్రధాన కార్యదర్శిగా బొడ్డు సుమలత, కార్యదర్శిగా కలవేని శ్రీలత, కోశాధికారిగా లగిశెట్టి శైలజ, సంయుక్త కార్యదర్శిగా చిలువేరు లక్ష్మి, కార్యవర్గ సభ్యులుగా చిలువేరు రజిత, కలవేన సుమలత, చిలువేరి వెంకటమ్మలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు, వార్డు మెంబర్స్, కార్యకర్తలు ఉన్నారు. ఓడేడు గ్రామ అధ్యక్షురాలుగా అల్లాడి మమత, ఉపాధ్యక్షురాలుగా రత్న లక్ష్మి, పోలం దేమ్మ, ప్రధాన కార్యదర్శిగా జక్కుల రాధమ్మ, కోశాధికారిగా గంధం సమ్మక్క, సంయుక్త కార్యదర్శిగా రత్న సమ్మక్క, ప్రచార కార్యదర్శిగా ఎండి. గౌసియా, కార్యవర్గ సభ్యులుగా గాజుల లక్ష్మి, శీలం మల్లక్క, వాడపల్లి విజయ బోగి, శారద, పూదరి మమత, రత్న, భాగ్యను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాను కుమార్, గ్రామ శాఖ అధ్యక్షుడు నరెడ్ల రమేష్, రైతు సమన్వయ సమితి పాపారావు, సీనియర్ మండల నాయకులు పూదరి మహేందర్, లక్ష్మి వార్డు మెంబర్స్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# షర్మిల ఆరోపణలు ఖండిస్తున్నాం

## - జిల్లా కౌన్సిల్ ఫోరం చైర్మెన్ వడ్లూరి గంగరాజు



**చొప్పదండి ప్రబాతవార్త:**

వైఎస్ఆర్ టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చొప్పదండి పట్టణంలో నిర్వహించిన పాద యాత్రలో భాగంగా ముఖ్యమంత్రి కెసిఆర్‌పై ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పై అనుచిత వాక్యాలు, అవినీతి ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కౌన్సిల్‌ఫోరం చైర్మెన్ వడ్లూరి గంగరాజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతాన్ని మర్చిపోయి ఉన్నారేమో కానితెలంగాణ బిడ్డలు గతాన్ని మర్చిపోలేదని అన్నారు. మీ తండ్రి ముఖ్యమంత్రి ఉన్న కాలంలో తెలంగాణ నాయకులపై ఉద్యమకారులపై అణిచివేత దోరణి ప్రదర్శించి తెలంగాణ రాష్ట్రం ఇవ్వకుండా అడ్డుపడిన వాళ్లలో మొదటివ్యక్తి అలాంటి తెలంగాణ ప్రజల గురించి తెలంగాణ రాష్ట్రం గురించి మాట్లాడె నైతిక హక్కు లేదని అన్నారు. నీళ్లు, నిధులు, నియమకాలు, విద్యావైద్యం ప్రాజెక్టుల గురించి వైఎస్ షర్మిల మాట్లాడుతూ ఉంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఎద్దెవా చేశారు. ఎమ్మెల్యే పై మీరు చేసిన అనుచిత వాక్యాలు గాను తక్షణమే క్షమాపణ చెప్పాలని అన్నారు. ఎమ్మెల్యే సుంకె రవి శంకర్‌పై చేసిన అవినీతి ఆరోపణలు హస్య స్పదంగా ఉన్నాయని, 30 సంవతసరాలు విద్యా సంస్థలు నడుపుతునే ఉన్నారని అన్నారు. మీ స్థాయిని మరిచి రాజకీయ జోకర్‌లాగా మాట్లాడరని అన్నారు. కుట్రలు కుతంత్రాలతో తెలంగాణ గడ్డపై అడుగుపెట్టిన మీరు తెలంగాణలో గడ్డిపోచను కూడా కదలించలేరని ఈ సందర్భంగా హెచ్చరించారు. తక్షణమే ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే కు తెలంగాణ ప్రజలకువైఎస్ షర్మిల క్షమాపణ చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ దండే జమున కృష్ణ, గడ్డం హరికృష్ణ, గుండేటి వంశీ, చంద్రయ్య, వడ్లూరి వెంకట స్వామి, వడ్లూరి జానీ, చిలుకరాజు, బాసం కనుకయ్య, కాటం రాములు, పాల్గొన్నారు.

# పొన్నం ప్రభాకర్‌ను విమర్శించే అర్హత బిజేపి నాయకులకు లేదు

**చొప్పదండి ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక బిజేపి నాయకులు వారి స్థాయి మరిచి పొన్నం ప్రభాకర్ గురించి మాట్లాడడం చూస్తుంటే వారి రాజకీయ పరిపక్వతను సూచిస్తుందని అన్నారు. అబివృద్ధి విషయంలో జిల్లాపైన తనదైన ముద్ర వేయడంతో పాటు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం స్వంత ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి పైనే తిరుగుబాటు చేసిన ఘనత పొన్నం ప్రభాకర్‌కే దక్కుతుందని అన్నారు. పొన్నం ప్రభాకర్ చేసిన అభివృద్ధిపై చర్చ జరపడానికి మేము సిద్దంగా ఉన్నామని దమ్ముంటే ఈ నాలుగేళ్లలో బండి సంజయ్ చేసిన అభివృద్ధి ఎంటో కొంచెం తెల్సుకుని మాట్లాడితే మంచిదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎవరైనా అవినీతికి పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకున్నామని ఇప్పటి వరకు గత పదేళ్లుగా బిజేపి ప్రభుత్వం అవినీతి పరులకు వంత పాడటం లేదంటే పార్టీలోకి చేర్చుకోవడం తప్ప సాధించింది శూన్యమని అన్నారు. అలాగే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ పై అక్రమ కేసులు నమోదు చేయడం చూస్తుంటే కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు నిరంకుశ వైఖరిని సూచిస్తుందని ఇప్పటికైన ఈ నీచ రాజకీయలు పక్కనపెట్టి రెండు ప్రభుత్వాలు అభివృద్ధిపైన దృష్టి పెట్టాలని లేకుంటే కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అద్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, జిల్లా బిసి సెల్ ప్రధాన కార్యదర్శి గుర్రం రమేష్ గౌడ్, సీనియర్ నాయకులు మావురపు రాములు, యూత్ కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి కనుమల్ల రాజశేఖర్, నాయకులు బండారి అఖిల్ గౌడ్, బత్తిని తిరుపతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్‌క్లబ్ మరమ్మత్తుకు జీయం టీవీ రావు పరిశీలన

**రామగిరి, నవంబర్15, ప్రభాతవార్త**

మండలంలోని సెంటీనరీకాలనీలో గల ప్రెస్‌క్లబ్ మరమ్మత్తుకు ఆర్జీ3 జీయం తన్నీరు వెంకటేశ్వరరావు మంగళవారం రాత్రి అధికారులతో కలిసి పరిశీలించారు. వివారల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా సెంటీనరీకాలనీలో ఉన్న ప్రెస్‌క్లబ్ శిథిల వ్యవస్థలోకి చేరింది. దీంతో పాతికేయులు దానిని వినియోగించడం లేదు. ఈ క్రమంలో గత ఆరు రోజుల క్రితం మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు బొల్లవరం విజయనందరావు ఆర్జీ3 ఏరియా జనరల్ మేనేజర్ తన్నీరు వెంకటేశ్వరరావును కలిసి ఈ ప్రెస్‌క్లబ్‌ను గతంలో యాజమాన్యం నిర్మించి ఇవ్వడం జరిగిందని, అది గత రెండు సంవత్సరాల నుంచి శిథిల వ్యవస్థలోకి చేరడంతో పూర్తిస్థాయిలో వినియోగించుకోలేక ఇబ్బందుల పడుతున్నామని, ప్రత్యేక చొరవ తీసుకోని శిథిల వ్యవస్థలో ఉన్న ఈ పెస్‌క్లబ్‌ను మరమ్మత్తులు చేయించాలని విన్నవించిన సంగతి తేలిసిందే, డీజీయం (ఇంచార్జీ) పద్మరాజు ఈఈ, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు బొల్లవరం విజయ నందరావుతో కలిసి పరిశీలించగా వాటి వివరాలను జీయంకు వివరించి మారో మారు మంగళవారం రాత్రి ప్రెస్‌క్లబ్‌లో చేయించాల్సి పనులను జీయంకు వివరించారు. ఈ క్రమంలో జీయం తన్నీరు వెంకటేశ్వరరావు ఈ పెస్‌క్లబ్‌ను పరిశీలించి అన్నివిధాలుగా అనువుగా ఉన్నదని, దీనిని పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేయించి పాతికేయులకు అందుబాటులోకి తీసుకురావాలని సివిల్ డీజీయం (ఇంచార్జీ) పద్మరాజు ఈఈని ఆదేశించారు. ఆయన వేంట పర్సనాల్ డిజీయం విలాస్ శ్రీనివాస్ పొద్దారు, డివైపిఎం కావూరి మారుతిలున్నారు.




# పోతారంలో విద్యార్థులకు టిడి వ్యాక్సినేషన్

**ముత్తారం, ప్రభాతవార్త.**



ముత్తారం మండలంలోని పోతారం గ్రామంలో గల జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో చదువుకుంటున్న 10 నుంచి 15 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులకు మండల వైద్యాధికారిని డాక్టర్ షణ్ముక రెడ్డి ఆధ్వర్యంలో టిడి వ్యాక్సినేషన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది విద్యార్థులకు వాక్సినేషన్ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపీవో వేణు మాదవ్, గ్రామ సర్పంచ్ నెత్తెట్ల మహేందర్, ఎంపిటిసి బియ్యాని శ్యామల సదానందం, వైద్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులున్నారు.

# 50కుర్చీలను అందజేసిన ఎంపిటిసి

**ముత్తారం, ప్రభాతవార్త.**



మండలంలోని లక్కారం మున్నూరు కాపు సంఘానికి ఎంపిటిసి వొద్ది తిరుమల తిరుపతి తన సొంత ఖర్చులతో 50 కుర్చీలను మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అత్తె లలిత చంద్రమౌళి, తెరాసా గ్రామ అధ్యక్షులు మాదాసి రమేష్, రైతు బంధు గ్రామ శాఖ అధ్యక్షుడు బర్ల కొమురయ్య, కాపు సంఘం అధ్యక్షులు దారకొండ రమేష్, కుల పెద్దలున్నారు.

# ముత్తారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అందుబాటులో విత్తనాలు

**ముత్తారం, ప్రభాతవార్త.**

ముత్తారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో రైతులకు అందుబాటులో విత్తనాలు ఉన్నాయని కెడిసిసి బ్యాంక్ జిల్లా డైరెక్టర్, సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వరి విత్తనాలు ఎంటియు 1010 25 కిలోల బస్తా 883 రూపాయలని, కెఎన్ఎం 118 25 కిలోల బస్తాకు 883 రూపాయలని, శనిగలు 25 కిలోల బస్తా 1575 రూపాయలని, పెసరి రెండు కిలోల బస్తాకు 210 రూపాయలని, మినుములు 25 కిలోల బస్తాకు 205 రూపాయలని తెలిపారు. అదేవిధంగా నల్ల పారదాలు కూడా అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. కావాల్సిన రైతులు ఆధార్ కార్డు జిరాక్స్‌తో సంఘం కార్యాలయంలో సంప్రదించాలని ఆయన సూచించారు.

# అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసిన సర్పంచ్

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



జూలపల్లి మండల కేంద్రం బాల్రాజ్ పల్లె గ్రామాల్లో అయ్యప్ప మాల ధరించిన స్వాములకు మంగళవారం జూలపల్లి సర్పంచి ధారబోయిన నర్సింగ యాదవ్ రుచికరమైన వంటలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్పస్వామి కృప స్వామిజీలకు ఉండి క్షేమంగా పోయి తిరిగి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి కోరుకంటి లచ్చన్న, తోట రవి, పెరిక రవి, కుంటూరి రాజయ్య, తిరుపతి, మోహన్, శ్రీనివాస్, కొల్లూరి స్వామిగౌడ్, శ్రీనివాసులతో పాటు స్వాములు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే పిల్లలు ఆరోగ్యం

**-జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్**

*మానకొండూర్, ప్రభాతవార్త :*

గర్భిణీ, బాలింతలు పౌష్టికాహారం తీసుకున్నప్పుడే పిల్లలు ఆరోగ్యంగా జీవిస్తారని జిల్లా ఆదనపు కలెక్టర్ అగర్వాల్ తెలిపారు. మంగళవారం మండలంలోని లక్ష్మీపూర్ అంగన్వాడీ కేంద్రంలో పోషన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ, బాలింతలు, చిన్న పిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తూ వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతుందన్నారు.



తల్లిపాల ప్రాముఖ్య పిల్లలకు గ్రోత్ తీస్తు, లోప పోషణ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. గర్భిణీలు, కిషోర బాలికలకు రక్తహీనత లోపాన్ని తగ్గించేందుకు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ ఆహారపు అలవాట్లు మార్చుకోవాలన్నారు. గర్భిణీ, బాలింతలు వైద్య పరీక్షలు నిర్వ హించుకొని వైద్యుల సలహా మేరకు ఆరోగ్యాన్ని జాగ్రత్త గా చూసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నే వైద్య పరీక్షలు నిర్వహించు కోవాలని . ప్రతి అంగన్వాడీ సెంటర్లో పెరటి తోటల పెంపకం పై అవగా హన సదస్సు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆ ర్డిఓ శ్రీలత, ఎంపీపీ ముద్దసాని సులోచన, డీడబ్ల్యూఓ సబిత, ఎంపీడీవో దివ్యదర్శన్‌రావ్, సర్పంచ్ అర్చన, మెడికల్ ఆఫీసర్ బియాబాని, రూరల్ ఏసీడీపీవో సరస్వతి, సూపర్వైజర్, ఆశా, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్స్ పోషణ అభియాన్ టీం, డీపీవో రోమిళ, బీపీఏ రాజు, గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎంపిపి

*కమాన్‌పూర్, ప్రభాతవార్త.*



పిఏసిఎస్ ఆధ్వర్యంలో మండలంలోని గొల్లపల్లి, రొంపికుంట, గుండారం, జూలపల్లి, సిద్ధిపల్లె, పెంచికల్‌పేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం కమాన్‌పూర్ ఎంపిపి రాచకొండ లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వం ఇచ్చే మద్ధతు ధర పొందాలని అన్నారు. కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ బాద్రపు మల్లేష్, మండల వ్యవసాయాధికారి బండి ప్రమోద్ కుమార్, సర్పంచ్‌లు శీలారపు అనిత, కట్కం రవీందర్, ఆకుల ఓదెలు, బొల్లెపల్లి శంకర్ గౌడ్, తాటికొండ శంకర్, కొండ వెంకటేష్, ఎంపిటిసి సభ్యులు శవ్వ శంకరయ్య, అబ్బిడి వినోద, గొడిశెల ఉమా సంపత్, ఉప సర్పంచ్‌లు రాచకొండ చంద్రమౌళి, సతీష్, పోలుదాసరి సాయి కుమార్, జాబు సతీష్, లింగాల కుమార్‌తోపాటు పిఏసిఎస్ సీఈవో తిమ్మరాజు సంతోష్, రైతులు, హామాలీలు పాల్గొన్నారు

## డిఎంఎస్ ఎలక్ట్రికల్ సందర్శనపై ప్రీ రివ్యూ

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*




డిఎంఎస్ ఎలక్ట్రికల్ సందర్శనపై సంబంధిత అధికారులతో కాన్ఫరెన్స్ హాల్‌లో సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ మంగళవారం ప్రీ రివ్యూ నిర్వహించారు. ఈ నెల 17, 18న డిఎంఎస్ ఎలక్ట్రికల్ అధికారుల సందర్శనలో భాగంగా ఏరియాలో సేఫ్టీ మెనేజ్మెంట్ ప్లాన్ ప్రకారం రక్షణ పరమైన చర్యలు, డిఎంఎస్, ఎలక్ట్రికల్ రూల్స్ అండ్ రెగ్యూలేషన్ ప్రకారం ప్రమాదాలు జరగకుండా తీసుకుంటున్న రక్షణ పరమైన చర్యలపై సంబంధిత అధికారులతో చర్చించి డిఎంఎస్ అధికారులకు వివరించాలని జిఎం సూచనలు చేశారు. సమావేశంలో అఫీషీయేటింగ్ ఎస్ఓటూజిఎం, ఏరియా రక్షణాధికారి జి.రవీందర్, ఏరియా ఇంజనీర్ రాధాక్రిష్ణ రావు, ఏరియాలోని ఎలక్ట్రికల్‌కు సంబంధించిన వివిధ హోదాలకు చెందిన అధికారులున్నారు.

## బాలోత్సవంలో 'స్పందన'కు బహుమతులు

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*

ఈ నెల 12 నుంచి 14 వరకు గుంటూరు జిల్లా నంబూరు వివిఐటి ఇంజనీరింగ్ కళాశాలలో మూడు రోజుల పాటు 59 అంశాలలో సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ కేటగిరిలో జరిగిన బాలోత్సవంలో స్థానిక స్పందన మోడల్ స్కూల్‌కు మూడు బహుమతులు వచ్చాయి. రెండవ తరగతి చదువుతున్న విలోక్ అనే విద్యార్థి మట్టితో బొమ్మలు చేద్దాం అనే అంశంలో మొదటి



బహుమతి సాధించగా, జానపద గుసాడి నృత్యంలో ప్రేక్షకులను అలరించి రెండవ బహుమతి కైవసం చేసుకోవడంతోపాటు విద్యార్థినీలు చేసిన లంబాడి డాన్స్‌కు ప్రత్యేక బహు మతి సాధించారు. ఈ బాలోత్సవంలో జానపద నృత్యం బృంద ప్రదర్శనలో గాయకుడు గాజుల రమేష్, బొమ్మకంటి వంశీలు పాడిన పాటలకు నిర్వహకులు ప్రత్యేకంగా అభి నందించారు. సుమారు 600 పాఠశాలలు, 13వేల మంది విద్యార్థులు పాల్గొన్న ఈ బాలోత్సవంలో పలు బహుమతులు రావడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ రావు, ఉపాధ్యా యులు సుహాసినీ, సునీత, శ్రీలత, వనిత, సుధారాణి, అనూష, రామక్రిష్ణ, ధనుంజయ్ తదితరులు విజేతలను అభినందించారు.

## వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*

కరీంనగర్‌లోని లైఫ్ లైన్ ఆసుపత్రిలోని ఐసియులో చికిత్స పొందుతున్న పెద్దపల్లి మండల ఫొటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు సీపల్లి ప్రవీణ్‌ను పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం పెద్దపల్లి మండల, జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో 23,016 రూపాయలను కుటుంబ సభ్యులకు మంగళవారం అందించారు. కార్యక్రమండల మండల అధ్యక్షులు, జిల్లా కోశాధికారి వనపర్తి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు రెడ్డి భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోగుల విజయ్ కుమార్, సుల్తానాబాద్ మండల అధ్యక్షులు ఎల్ల రాజు, మోర విక్రమ్, సీపల్లి రవీందర్, సీపెల్లి దిలీప్‌తోపాటు పలువురున్నారు.



## మానవత్వం చాటిన దివ్యాంగులకు సెల్యూట్

*మానకొండూర్, ప్రభాతవార్త :*



నేను మాత్రమే బాగుండాలి, తోటి వారు కష్టాలు ఉంటే వారి కష్టాన్ని చూసి పైశాచిక ఆనందం పొందే మనుషులు ఉన్న నేటి సమాజంలో తెలంగాణ దివ్యాంగుల పట్ట భద్రుల సంఘం మండలంలోని ముంజంపల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి రవీంద్ర చారి ఓ నిరుపేద కుటుంబానికి రూ.22వేలు వైద్య ఖర్చులకోసం ఆర్థిక సహాయంగా నగదు అందజేసి ఆ కుటుంబానికి మానవత్వంతో దివ్యాంగుల పట్టభద్రుల సంఘం అకాడగా నిలిచి మనోధర్యాన్ని కల్పించారు. వివరాల్లోకి వెళ్తే ముంజంపల్లి గ్రామానికి చెందిన రవీంద్రచారి కరీంనగర్ కు వెళ్లి కులవృత్తి అయిన వడ్రంగి కూలిపని చేసుకుంటు కుటుంబాన్ని పోషిస్తున్నారు. రోజులాగే రవీంద్ర చారి కూలి పనికి వెళ్ళగా ప్రమాదవశాత్తు ఆయన చెతి వేళ్ల యంత్రంలో ఇరుక్కుపోయి నరాలు తెగినాయి. నిరుపేద రవీంద్ర చారి కుటుంబానికి తెలంగాణ దివ్యాంగుల పట్టభద్రుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందగిరి జగదీశ్వర చారి అండగా నిలిచి నిరుపేద కుటుంబానికి సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. అవయవాలు అన్ని బాగున్నా పట్టించుకోని సమాజంలో నిరుపేద కుటుంబానికి దివ్యాంగుల పట్టభద్రుల సంఘం అండగా నిలవడంతో సంఘం సభ్యుల సేవా భావానికి మండల ప్రజలు సెల్యూట్ చేస్తున్నారు.

## 18 రైస్ మిల్లర్లకు షోకాజ్ నోటీస్‌లు

*సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 15, ప్రభాతవార్త :*

జిల్లాలో వరి ధాన్యాన్ని దిగుమతి చేసుకోవడంలో పలువురు రైస్‌మిల్లర్‌లు నిర్లక్ష్యం వహించడంతో షోకాజ్ నోటీస్‌లను జారీ చేశారు. జిల్లాలోని 18 రైస్ మిల్లర్లకు జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ షోకాజ్ నోటీస్‌లను జారీ చేశారు. రానున్న రెండు రోజుల్లో దాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని అదనపు కలెక్టర్ రైస్ మిల్లర్లను ఆదేశించారు. లేని పక్షంలో సదరు రైస్ మిల్లర్లపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షున్ని పరామర్శించిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

*కమాన్‌పూర్, ప్రభాతవార్త.*



కమాన్‌పూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూంపల్లి రాజయ్య తండ్రి ఇటీవల మరణించగా, మంగళవారం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పరామరి ంచారు. మృతికి గల కారణాలను రాజయ్యను అడిగి తెలుసుకొని ఓదార్చారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు తొట్ల తిరుపతి యాదవ్, సయ్యద్ అన్వర్, శవ్వ శంకరయ్య, సాగి శ్రీధర్ రావు, రంగు సత్యనారాయణ గౌడ్, మహమ్మద్ యూసుఫ్, లల్లూ, ఇక్బాల్, గాండ్ల మోహన్, మల్యాల తిరుపతితోపాటు పలువురు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌కు సత్కారం

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

రామగుండం మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందును యువ నాయకులు అంబటి సంతోష్ రావు సత్కరించారు. మంగళవారం సిఎం కెసిఆర్ వర్చువల్‌గా మెడికల్ కాలేజీలో విద్యా బోధనను ప్రారంభించిన అనంతరం మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందును యువ నాయకులు అంబటి సంతోష్ రావు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. రామగుండంలో మెడికల్ కాలేజీ ఏర్పాటుకు ఎనలేని కృషి చేసిన ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## కేజీబీవీ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

### - తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టిపిటిఎఫ్)

*వేములవాడరూరల్, ప్రభాతవార్త :*

కస్తూర్బాగాంధీ విద్యాలయాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారంలో భాగంగా తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మూడు దశల పోరాటానికి రూపకల్పన జరిగింది. దీనిలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలంలోని అర్బన్ రూరల్ కేజీబీవీ పాఠశాల ఎదుట మంగళవారం రోజున భోజన విరామ సమయంలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. మర్రిపల్లి కేజీబీవీ పాఠశాల ఎదుట జరిగిన నిరసన ప్రదర్శనలో టిపిటిఎఫ్ ప్రతినిధులు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ ఓబిసి సామాజిక వర్గాలతో పాటు మైనారిటీల కోసం మంచి విద్యను అందించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం 2004 సంవత్సరంలో ప్రారంభించిన కేజీబీవీ పాఠశాలలు సమస్యలకు నిలయంగా మారి ఉద్యోగ భద్రత లేకుండా చాలీచాలని వేతనాలతో కనీస సౌకర్యాలకు కూడా నోచుకోకుండా మహిళా ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ పనిచేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. రాత్రి వేళల్లో విద్యార్థినుల బాగోగులు చూడటానికి మ్యాట్రిన్లను నియమించకుండా సాధారణ సెలవు సౌకర్యాలు కూడా కల్పించకుండా ప్రభుత్వం గాలికి వదిలేసిందని పేర్కొన్నారు. దేశంలోని అనేక రాష్ట్రాలలో కేజీబీవీ ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం సమాన పనికి సమాన వేతనం అందజేయకుండా మరోవైపు అధికారుల వేధింపులతో ప్రతిక్షణం తీవ్ర ఆవేదనతో మహిళా ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటన్నింటిని పరిష్కరించడానికి బాధ్యతగా తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ముందుకు వచ్చి మూడు దశల ఆందోళన కార్యక్రమాలు చేపట్టిందని పేర్కొన్నారు. వీరి సమస్యలపై జిల్లా రాష్ట్ర స్థాయిలో కూడా నిరసనలు చేపడుతున్నామని వివరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని డిమాండ్ చేసింది. మంగళవారం రోజున మర్రిపల్లి కస్తూర్బా గాంధీ పాఠశాల ఎదుట జరిగిన నిరసన కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్‌తో పాటు ఉపాధ్యాయినులు మరియు తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ప్రతినిధులు రామచంద్రం అంజయ్య, శ్రీనివాస్, శ్రీధర్, కృష్ణ సంజీవరెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## మీటర్ ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించాలి

*వేములవాడరూరల్, ప్రభాతవార్త :*

రాజన్న సిరిసిల్ల జిల్లాలో సెస్ ఎన్నికల నేపథ్యంలో అధికార పార్టీ అధికార యంత్రాంగం వ్యవహరిస్తున్న తీరుపై వేములవాడ రూరల్ బిజెపి మండల అధ్యక్షుడు జక్కుల తిరుపతి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. నియంత పోకడకు నిలువెత్తు నిదర్శనంగా కేటిఆర్ కేసీఆర్‌లు మారారని విమర్శించారు. ఏదైతే సెస్ ఎన్నికలు జరపకుండా నామినేటెడ్ పదవులు టిఆర్ఎస్ నాయకులకు అప్పనంగా ఇవ్వడం జరిగిందో దీనిపై హైకోర్టులో పిటిషన్ వేయడం జరిగింది. ఆ వెంటనే హైకోర్టు ఎన్నికల నోటిఫికేషన్ కూడా విడుదల చేసిన విషయం మనందరికి తెలిసిందే. విద్యుత్ వినియోగదారులు ఆడపాదడపా కరెంటు బిల్లు బకాయి ఉంటే ఓటర్ లిస్టులో నుండి వారి పేర్లను అధికారులు తొలగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వమే వేలకోట్ల కరెంటు బకాయిలు లేదా అంటూ ప్రశ్నించారు. చిన్నపాటి కరెంటు బిల్లు బకాయి చూపించి ఓటర్ శాతాన్ని తగ్గించి టిఆర్ఎస్ నేతలను గెలిపించడమే లక్ష్యంగా లిస్టు నుండి పేరు తొలగించడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ఇప్పటికైనా కలెక్టర్ దీనిపై స్పందించి యధా విధిగా మీటర్ పేరు మీద ఉన్న ప్రతిఒక్కరికి ఓటు వేసే అవకాశం కల్పించాలని వేములవాడ రూరల్ బిజెపి పక్షాన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.



## వడ్లు కొనుగోలు చేయాలి

### - వడ్ల బస్తాలతో రైతుల ధర్నా

*గంభీరావుపేట, ప్రభాతవార్త :*

గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో వడ్లు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ వడ్ల లోడ్‌తో ఉన్న వాహనాలతో రైతులు రోడ్డుపై బైటాయించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక బస్తాకు 40 కిలోలు, బస్తా బరువు 600 గ్రాములు కలిపి 40,600 కిలోలు తూకం వేయాల్సి ఉండగా, 43 కిలోలు తూకం వేస్తూనే వడ్లను అన్‌లోడ్ చేసుకుంటామని రైస్‌మిల్లర్లు అంటున్నారని ఆరోపించారు. దీని వల్ల క్వింటాల్‌కు 6 కిలోల వరకు తాము నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయాన్ని స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్తే పట్టించుకోవడం లేదని, 42 కిలోలకు తూకం వేయాలని మిలర్లవైపే మాట్లాడుతున్నారని వాపోయారు. 42 కిలోల చొప్పన పంపిన ట్రాక్టర్ లోడ్‌ను మిల్లర్లు దించుకోవడం లేదని మరో అదనంగా లోడ్‌కు రెండు సంచులు కట్ చేస్తున్నారని ఆరోపించారు. సంచికి 41 కిలోలు మాత్రమే తూకం వేయాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు వచ్చి హామీ ఇచ్చే వరకు ధర్నా విరమించేది లేదని భీష్మించుకుని కూర్చున్నారు. విషయం తెలుసుకున్న సీఐ మొగిలి, ఎస్ఐ మహేష్, సివిల్ సప్లయ్ అధికారి నవీన్ సంఘటన స్థలానికి చేరుకొని రైతులతో 41 కిలోలు మాత్రమే తూకం వేయిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.



## పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

### - లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన ఎంపీపీ పడగల మానస

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుందని, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎంతో మంది పేదలకు లబ్ధిచేకూరుతుందని ఎంపీపీ పడగల మానస రాజు అన్నారు. తంగళపల్లి మండల కేంద్రంలోని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. చెక్కుల మంజూరు పట్ల సీఎం కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు లబ్ధిదారుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పడగల మానస రాజు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, సర్పంచ్ అంకారపు అనిత, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి, మాజీ సర్పంచ్ అంకారపు రవీందర్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బండి జగన్, నూలుగొండ శ్రీనివాస్, వార్డు సభ్యులు పర్శరాములు, శ్రీనివాస్, కనకరాజు లింగం, అనిల్, మల్లికార్జున్, రమణ, మహేష్, రమేష్, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సభ పోస్టర్ ఆవిష్కరణ

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో తంగళపల్లి మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన పద్మశాలి కళ్యాణ మండపంలో జరిగే ఉద్యమకారుల ఆత్మగౌరవ సభకు ఉద్యమకారులందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఐదు కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఉద్మమకారులకు ఉచిత బస్, రైల్వే పాస్‌లు, ఫించన్, ఈఎస్ఐ కార్డులను, డబుల్ బెడ్‌రూం అందించాలన్నారు. వడ్డీలేని రుణాలతో పాటు నామినేటెడ్ పదవులలో ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలని వెల్లడించారు. ఉద్యమకారులను స్వతంత్ర సమరయోధులుగా గుర్తించి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున ఉద్యమకారులను సన్మానించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ



ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కుసుమ విష్ణుప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుస్స వేణు, జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటుక మహేష్, మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, పర్శరాం, నరసింహారెడ్డి, భూపతి, నరసయ్యగౌడ్, వేణు, మధు, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించాలని కలెక్టరేట్‌కు తరలిన సర్పంచులు

### - జిల్లా అధికారులకు వినతి పత్రాలు

*చందుర్తి, ప్రభాతవార్త :*

గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కోరుతూ చందుర్తి మండల సర్పంచులు మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌కు తరలి వెళ్ళారు. జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసేందుకు వెళ్లగా కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, జడ్పీ సీఈవో గౌతంరెడ్డికి వినతిపత్రాన్ని



అందజేశారు. ఉపాధిహామీ పథకం కింద గత సంవత్సరం క్రితం చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లులు నేటికి రాకపోవడంతో అప్పుల పాలయ్యామని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తూ వినతి అందజేశారు. ఫిబ్రవరి మాసం నుండి గ్రామపంచాయతీలకు ఎఫ్‌ఎఫ్సి నిధులు రావడం లేదని తెలిపారు. ఆగస్టు మాసం నుండి స్టేట్ ఫైనాన్స్ నిధులు రాకపోవడంతో, చేసిన పనులకు బిల్లులు రాక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. చేసిన పనుల బిల్లులు రాక అప్పుల పాలయ్యామని సర్పంచులు తెలిపారు. గ్రామపంచాయతీ ట్రాక్టర్ నిర్వహణ ఖర్చులు, డీజిల్, విద్యుత్ బిల్లులు భారంగా మారిందన్నారు. గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు నేటికీ చేపట్టకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ధాన్యం కొనుగోళ్లలో కటింగ్ విధానాన్ని రద్దు చేయాలని జిల్లా పౌరసంబంధాల శాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కమలాకర్‌రావు, సర్పంచులు రాపల్లి గంగాధర్, అంజిబాబు, లింగంపల్లి కరుణాకర్, లక్ష్మీనారాయణ, మ్యాకల పర్శరాములు, నేతికుంట జలపతి, లింగంపల్లి సత్తయ్య, దుమ్ము అంజయ్య, సిరికొండ ప్రేమలత శ్రీనివాస్, అంచ సుమ శ్రీహరిరెడ్డి, అంబిరి కల్పన నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్ వైద్య శిబిరానికి విశేష స్పందన

*వేములవాడ, ప్రభాతవార్త :*

వేములవాడ మండలం మారుపాక గ్రామంలో మంగళవారం ఆయుష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ స్వయంప్రభ, ఎంపీపీ బూర వజ్రవ్వ ప్రారంభించారు. వైద్యురాలు నీరజ దాదాపు 200 మందిని పరీక్షించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా వైద్యురాలు నీరజ మాట్లాడుతూ ఈ శిబిరంలో దీర్ఘకాలిక వ్యాధులు ఇతర రుగ్మతలతో బాధపడుతున్న వారికి ప్రత్యేకమైన మందులు అందించడం జరిగిందన్నారు. అన్ని వ్యాధులకు మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే రసమయి నోరు అదుపులో పెట్టుకో...!!!

## -- వోరెం జయ చందర్

**శంకరపట్నం, ప్రభాత వార్త:**
మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నోరు అదుపులో పెట్టుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు మానకొండూరు నియోజకవర్గం ఆశావాహులు వోరెం జయచందర్ ఎమ్మెల్యే రసమయిని హెచ్చరించారు. మంగళవారం శంకరపట్నం మండలం మొలంగూర్ శివారులో గల లలిత ఇండస్ట్రీస్ ఆవరణలో బిజెపి పార్టీ మండల శాఖ అధ్యక్షులు చల్ల ఐలయ్య అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జయచందర్ మాట్లాడుతూ... గన్నేరువరం మండలం గుండ్లపల్లి వద్ద జరిగిన ఘర్షణలో బిజెపి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎలాంటి సంబంధం లేకున్నా మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఉద్దేశ పూర్వకంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపి బండి సంజయ్, జిల్లా బిజెపి నాయకులను, కార్యకర్తలపై నోరు ఉంది కదా అని ఇష్టానుసారంగా దూషిస్తూ మాట్లాడడం సరికాదని హితవు పలికారు. మానకొండూరు నియోజకవర్గంలో ఎంపి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ పార్లమెంట్ పరిధీలోని గ్రామాల్లో ప్రత్యేక్షంగా వేల కోట్లతో సిఆర్ఐఎఫ్ నిధులు నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి కోసం ఎంపిగా సంజయ్ ప్రత్యేక నిధులు మంజూరు చేశారని, అభివృద్ధి రసమయికి, టిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు కనబడడం లేదని ఎద్దేవా చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా జాతీయ రహదారుల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలను మంజూరు చేయించిన ఘనత సంజయ్ కుమార్‌కె దక్కిందన్నారు. ఇప్పటికైనా రసమయి బాలకిషన్ ఎంపి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ని, పార్టీ శ్రేణులను దూషించడం మానుకోవాలని లేకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. మండలంలో ఇటీవల నూతనంగా రేషన్ దుకాణాల మంజూరును పునహర్వులకు, టిఆర్ఎస్ కార్యకర్తలకు ఎమ్మెల్యే రసమయి మంజూరు చేయించాడని ఆరోపించారు. రేషన్ డీలర్ల నియామకంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి అవసరమైతే కోర్టును కూడా ఆశ్రయిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ అధ్యక్షులు ఐలయ్య, ఉపాధ్యక్షులు మాడ వెంకట రెడ్డి, అధికార ప్రతినిధి అలివేలి సమ్మిరెడ్డి, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కేశవపట్నం ఎంపిటిసి ఏనుగుల అనిల్, నాయకులు దండు కొమురయ్య, సదాశివ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జగ్గారెడ్డి, రాజేందర్, నరేందర్, సాగర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ సరఫరాలో నాణ్యతతో పాటు బాధ్యతతో విధులు నిర్వహించాలి

### -- జగిత్యాల విద్యుత్ ఎస్ఈ సత్యనారాయణ

**మల్యాల, ప్రభాత వార్త:**
విద్యుత్ సరఫరాలో నాణ్యతతో పాటు వినియోగదారులకు అందుబాటులో విధులు నిర్వర్తించి బాధ్యతతో సేవలను అందించాలని జగిత్యాల విద్యుత్ సూపరిండెంట్ ఇంజనీర్ జి. సత్యనారాయణ కోరారు. మంగళవారం ఆయన మల్యాల మండల కేంద్రంలో మల్యాల, గొల్లపల్లి విద్యుత్ సబ్ డివిజన్ పరిధీలోని మండలాల విద్యుత్ అధికారులు, ఇంజనీర్లు సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఉద్యోగి క్రమశిక్షణతో విధి నిర్వహణలో భాగంగా విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా మెరుగైనా సేవలను అందించి విద్యుత్ బకాయిల వసూల్ల కృషి చేయాలని అన్నారు. గృహ, వ్యవసాయ, వాణిజ్య రంగాలకు సంబంధించిన వివిధ కేటగిరీల కనెక్షన్లలో ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్లు చెడిపోకుండా ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. అంతేకాకుండా కాలిపోయిన, చెడిపోయిన మీటర్ల స్థానంలో వెంటనే కొత్త మీటర్లను ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలన్నారు. ఎస్‌సి, ఎస్‌టిలకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న 101 లోపు యూనిట్ల విద్యుత్ పథకంపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల డివిజనల్ ఇంజనీర్ రాజిరెడ్డి, మల్యాల,గొల్లపల్లి ఏడిఈలు రాజా బ్రహ్మాచారి, వరుణ్ కుమార్, ప్రొటెక్షన్ ఏడి శివరాం, టెక్నికల్ ఏడి నగేష్ కుమార్, ఈ ఆర్వో రమేష్, ఎస్ఏఓ తిరుపతయ్యతో పాటు అసిస్టెంట్, సబ్ ఇంజనీర్లు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



## తడి, పొడి చెత్తపై మున్సిపల్ కార్మికులకు అవగాహన కల్పించిన మున్సిపల్ కమీషనర్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**
జమ్మికుంట మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు తడి,



పొడి చెత్త పై మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య అవగాహన కల్పించారు. స్వచ్ఛ్ సర్వేక్షన్ 2022 - 23 లో భాగంగా మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య తడి, పొడి చెత్త సేకరణపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులు చెత్త సేకరణలో ప్రతి ఒక్కరు మాస్క్, గ్లౌస్‌లు, షూస్ ధరించి, ప్రజలకు చెత్త సేకరణ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ భూపాల్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, జవాన్లతో పాటు పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## తాటిపల్లిలో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన

**మల్యాల, ప్రభాత వార్త:**
వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మల్యాల మండలం తాటిపల్లి గ్రామంలో మంగళవారం ఆయిల్ ఫామ్ పంటల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫామ్ ఉద్యనవన శాఖ అధికారి అనిల్, స్థానిక ఏఈఓ శ్రీనివాస్‌లు మాట్లాడుతూ... ఆయిల్ ఫామ్ పంటలు వేయడం వలన రైతులకు అదనపు ఆదాయం కలుగుతుందని వివరించారు. ఆయిల్ ఫామ్ సాగుపై రైతులు ముందుకు రావాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, రైతు బంధు అధ్యక్షులు రామిరెడ్డి, అట్ల తిరుపతి రెడ్డి, మిట్టపల్లి తిరుపతి రెడ్డి, పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికుడికి ఆర్థిక సహాయం అందించిన మున్సిపల్ కమీషనర్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధీలోని కేశవపూర్‌లో పాతకాల శ్రీనివాస్ పారిశుద్ధ్య కార్మికుడి కొడుకు మృతి చెందగా వారికి మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య తను స్వంతంగా రూ. 5వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పాతకాల రమేష్, మేనేజర్ భూపాల్ రెడ్డి, సంపత్ రావు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన డిఆర్‌డివో

**మల్యాల, ప్రభాత వార్త:**
మల్యాల మండలం రామన్నపేట, ముత్యంపేట, లంబాడిపల్లి, తాటిపల్లి, తక్కలపల్లి గ్రామాలలో ఇటీవల ఏర్పాటు చేసిన వరి ధాన్యం కేంద్రాలలో



కొనుగోళ్ళ తీరును మంగళవారం డిఆర్‌డివో వినోద్ కుమార్ పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ... నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యం మాత్రమే మిల్లులలకు తరలించాలని సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారి ధ్రువీకరణ చేసిన రైతులకు మాత్రమే తూకం వేయాలని సంబంధిత నిర్వహణకు ఆదేశించారు. ధాన్యం తూకం వేగం పెంచాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని కూడా ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మల్యాల ఐకెపి ఏపిఎం రాజయ్య, మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపలు, కారుణ్య, మంజుల, కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలు గంగరాజు, ప్రభాకర్ పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న ఆలయంలో భక్తుల రద్దీ

**మల్యాల, ప్రభాత వార్త:**
ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం



పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. దీంతో ఆలయ పరిసరాలన్ని రద్దీమయమయ్యాయి. ఆలయంలోని క్యూలైన్లు భక్తులతో నిండిపోగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు క్యూలైన్‌ల ద్వారా శ్రీ స్వామి గారి దర్శనానికి బారులు తీరారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో మల్యాల ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్, ఆలయ సూపరిండెంట్ సునీల్ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షించారు. కార్తీక మాసం కావడం వల్ల సోమవారం వేములవాడ రాజన్న క్షేత్రంలో దర్శనం చేసుకున్న వేలాది మంది భక్తులు అనంతరం కొండగట్టుకు చేరుకోవడం వల్ల కొండపైన వాహనాల రద్దీ కూడా నెలకొంది.

## మాల మహానాడు హడక్ కమిటి కన్వీనర్‌గా మొగిళి

**శంకరపట్నం, ప్రభాత వార్త:**
శంకరపట్నం మండల మాల మహానాడు హడక్ కమిటి కన్వీనర్‌గా బూర్ల మొగిళిని నియామకం చేసినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ... మాల మహానాడు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ ఆదేశం మేరకు శంకరపట్నం మండలం హడక్ కమిటి కన్వీనర్‌గా వంకాయగూడెం గ్రామానికి చెందిన బూర్ల మొగిళి నియామకం చేసిన నియామక పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు మొగిళి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రభుత్వం మాటలుది కాదు, చేతలది..

### -బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*



టీఆర్ఎస్ ప్రభుత్వం మాటలది కాదు.. చేతలదని రాష్ట్రంలో ప్రతి ఒక్కరి బాగోగులను చూస్తూ వారి అభివృద్ధికి ఈ ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలు మరి ఏ ఇతర రాష్ట్రంలో కూడా తీసుకు రావాట్లేదని బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరుణ్‌కుమార్ అన్నారు. తలమడుగు మండలంలోని సుంకిడి గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బోథ్ శాసన సభ్యులు రాథోడ్ బాపురావు ఎమ్మెల్యేగా అయ్యాక బోథ్ నియోజక వర్గం అన్ని విధాల అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. అందులో భాగంగా నియోజకవర్గంలో పలు గ్రామాలలో రోడ్డు సౌకర్యం లేక అవస్థలు పడుతున్న ప్రజల కోసం ఎమ్మెల్యే స్థానిక మంత్రులను కలిసి వివరించగా నియోజక వర్గ మొత్తం 40 రోడ్లను రూ.42కోట్ల29లక్షల నిధులతో కొత్త బీటీ రోడ్డు మంజూరైనట్లు తెలిపారు.నిధులు మంజూరు కావడం పట్ల తలమడుగు టీఆర్ఎస్ పార్టీ మండల శాఖ నుంచి ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు సీఎం కేసీఆర్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ తోట వెంకటేష్, అధికార ప్రతినిధి కిరణ్‌కుమార్, రైతుబంధు అధ్యక్షులు జీవన్‌రెడ్డి, ఝురి సొసైటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు జిల్లా కో ఆర్డినేటర్ సునీతారెడ్డి, ఉపాధ్యక్షులు ప్రకాస్, ఎస్ఎస్పీ అధ్యక్షులు గంగాధర్ నాయకులు ఆశన్న, సంతోష్ శాస్త్రీ, పొచ్చన్న, శ్రీకాంత్ మహేశ్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

## శబరిమల వెళ్లే భక్తులకు ఆర్టీసీ స్పెషల్ బస్సు

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :*



అయ్యప్ప స్వాములు, శబరిమలకు వెళ్లే భక్తులకు తెలంగాణ ఆర్టీసీ స్పెషల్ బస్సులను నడుపుతుందని డిపో మేనేజర్ సాయన్న అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శబరిమల వెళ్లే అయ్యప్ప స్వాములకు సూపర్ లగ్జరీ బస్సును అందుబాటులో ఉంచుతుందని, 36 సీట్ల సామర్థ్యం ఆడియో, వీడియో సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. కిలోమీటర్‌కు 60 రూపాయల చొప్పున అద్దె చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. పదేళ్లలోపు కన్నెస్వాములు, గురుస్వాములు, వంటచేసే ఇద్దరు స్వాములతోపాటు అటెండర్‌కు ఉచిత ప్రయాణ సౌకర్యం ఉంటుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆంక్షలు లేని జీవనభృతి ఇవ్వాలి

### - ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు టి.శ్రీనివాస్

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



టీఆర్ఎస్ సర్కారు ఇచ్చిన హామీ మేరకు బీడీ కార్మికులకు ఆంక్షలు లేని జీవనభృతిని ఇవ్వాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు టి.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం భైంసాలో ధర్నా నిర్వహించారు. నర్సింహ కళ్యాణ మండపం నుంచి బీడీ కార్మికులతో కలిసి ఆర్డీవో ఆఫీస్ వరకు ర్యాలీ తీశారు. ప్రభుత్వం బీడీ పరిశ్రమను సంక్షోభంలో నెట్టిందని, మినీ సిగరేట్ కార్పోరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తుందన్నారు. దీనిపై లక్షలాది మది బీడీ కార్మికులు పనిదెబ్బతిని ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారన్నారు. చాలా మంది బీడీ కార్మికులు అర్హులుగా ఉన్నారని, వారికఇ ఇప్పటికీ పింఛన్ రావడం లేదన్నారు. అందరికీ పింఛన్లు అందే వరకు పోరాటాలు చేస్తామని తెలిపారు. అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సూర్య శివాజీ, కార్యదర్శి ఎం.హరిత, రాజు, వెంకటేష్, మహేంధర్, నవీన్, సాగర్, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ పాలన నశించాలి

### - మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పథంలో నడవాలంటే కాంగ్రెస్ పార్టీ వల్లే సాధ్యమని మాజీ ఎమ్మెల్సీ రాముల్‌నాయక్ అన్నారు. తలమడుగు మండలంలోని సుంకిడి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ఏమి చేయలేదని, చెప్పిన హామీలు చేయకుండా కుటుంబ ఆర్థిక లావాదేవీల కోసమే సీఎం కేసీఆర్ చూస్తున్నారని తెలంగాణలో కుటుంబ పాలన తీసుకొచ్చి ప్రజలకు అన్యాయంగా దోచుకుంటున్నారని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికితే ప్రజల అభివృద్ధి ఎక్కడ కూడా ఆగకుండా ముందుకు సాగుతుందని రైతులకు అండగా పిల్లలకు ఉన్నతమైన విద్య రుణ మాఫీలు అన్ని చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సాజిద్‌ఖాన్, మాజీ సింగల్ వీండో చైర్మన్ ప్రకాష్‌రావు, ఎంపీటీసీలు రమేశ్‌రెడ్డి, వెంకన్న యాదవ్, కమలాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్, టౌన్ ప్రెసిడెంట్ నగేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు అశోక్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్‌లో విజిలెన్స్ దాడులు

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



భైంసా పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లోని దుకాణాలపై మంగళ వారం కరీంనగర్ విజిలెన్స్ అధికారి ఎం. రవీంధర్, సిఐ తిరు పతిలు తనిఖీలు నిర్వ హించారు. ఇక్కడి షాపుల్లో ఎంఆర్‌పి కంటే అధిక ధరలకు విక్ర యాలు జరుపు తున్నారన్న ఫిర్యాదులు రావడంతో తనిఖీలు చేశారు. అగ్రిమెంట్‌లో లేని తినుబండరాలను సైతం విక్రయిస్తున్నట్లు గుర్తించారు. శుచి, శుభ్రత, పరిశుభ్రత పాటించకపోవడం లాంటి విషయాలను ఇలా అన్నింటిని తనిఖీలు చేసిన ఆఫీసర్లు ఆరు షాపులకు జరిమానా విధించారు. సంస్థ రూల్స్ ప్రకారం షాపుల నిర్వహణ కొనసాగించాలని వ్యాపారులకు సూచించారు. వారివెంట డిఎం అమృత, సిబ్బంది దామోదర్, భగవంత్‌రావు, రమణ తదితరులు ఉన్నారు.

## ప్రజలు ఆర్టీసీ కార్గో సేవలు వినియోగించుకోవాలి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*




ఆర్టీసీ ఆదిలాబాద్ రీజినల్‌లోని నిర్మల్ కార్గో విభాగంలో మంగళవారం రోజు రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. కార్గో నిజామాబాద్ ఆదిలాబాద్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ ఎం.మల్లేశయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆదిలాబాద్ రీజియన్‌లోని ఎగ్జిక్యూటివ్‌లు, కంప్యూటర్ ఆపరేటర్లు, బుకింగ్ క్లర్క్‌లతో రివ్యూ మీటింగ్ ఏర్పాటుచేశారు. అనంతరం నిర్మల్ బస్టాండ్ నుంచి వివేకానంద చౌక్ నారాయణరెడ్డి మార్కెట్, గాంధీచౌక్ నుంచి నిర్మల్ బస్టాండ్ వరకు భారీ ఎత్తన ర్యాలీ నిర్వహించి వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఆర్టీసీ కార్గోలో మీ వస్తువులు పంపండి అతి తక్కువ ధరలతో వేగంగా భద్రంగా మీ గమ్యస్థానం చేరుస్తామని ప్రతీ దుకాణ సముదాయాలకు వెళ్లి అవగాహన కల్పించారు. నిర్మల్ బస్టాండ్‌లో గల కార్గో బుకింగ్ కార్యాలయంలో బుకింగ్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎ.ప్రశాంత్‌రెడ్డి, ఆర్ఎం ఈ ఆదిలాబాద్ కె.సాయన్న, ఆర్‌సిడి ఆదిలాబాద్ మల్లేష్, డిఎం ఈ ఆసిఫాబాద్ అన్సార్, కిశోర్, మహేష్, డిఎంఈ మంచిర్యాల కాశీరాం, మురళీ, వినోద్, సాయి, ఎస్‌కె షాహిద్, నిజామాబాద్ బోధన్ వారు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త

## విద్యార్థుల బాధ్యత ఎవరిది..

### జరగారానిది జరిగితే బాధ్యులు ఉపాధ్యాయులేనా..!

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*



తలమడుగు మండలంలోని సుంకిడి గ్రామంలో గల జడ్పీపీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థులు మధ్యాహ్న భోజనం పాఠశాలలో చేసిన తర్వాత ప్లేట్లను కడగడానికి పాఠశాల నుంచి బయటకు వచ్చి ప్లేట్లను కడిగి వెళ్తున్నారు. బయటకొచ్చి అంటే గోడ బయటకు కాదు.. అంతర్రాష్ట రహదారి దాటుతూ పక్కన ఉన్న బోరింగ్ దగ్గర ప్లేట్లను కడిగి విద్యార్థులు తిరిగి పాఠశాలకు వెళ్తున్నారు. ఏమి జరగకపోతే సరే కానీ ఆ మహారాష్ట్రకు వెళ్లే అంతర్రాష్ట రహదారిపై ప్రతి రోజు వేలాది సంఖ్యలో వాహనాలు టిప్పర్లు బస్సులు వెళ్తూనే ఉంటాయి. పిల్లలు బయటకు ప్లేటులన కడగడానికి వచ్చిన సమయంలో ఏదైనా జరగరానిది జరుగుతే పిల్లల పట్ల బాధ్యత పాఠశాల ఉపాధ్యాయులదా. లేదా ప్రజా ప్రతినిధుల వారి బాధ్యత ఎవరిదని వారి తల్లిదండ్రులు వాపోతున్నారు.ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది విద్యార్థులు బయటకు వెళ్తున్నా పట్టించుకోక పోవడంపై పలువురు విమర్శిస్తున్నారు.

## కార్యకర్త కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*



తలమడుగు మండలంలోని లచ్చాంపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పొలస ముకుంద్ మృతి చెందారు. వారి కుటుంబాన్ని మంగళవారం మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఎంపీపీ కల్యాణం లక్ష్మి రాజేశ్వర్ మనుమరాలు మొదటి పుట్టిన రోజు వేడుకల్లో హాజరయ్యారు. వారితో పాటు ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ సాజిద్‌ఖాన్, తలమడుగు జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ ప్రకాష్‌రావు, ఎంపీటీసీలు రమేశ్‌రెడ్డి, వెంకన్న యాదవ్, కమలాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్, టౌన్ ప్రెసిడెంట్ నగేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు అశోక్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థికి సన్మానం

*లక్ష్మణచందా,ప్రభాతవార్త :*



ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన విద్యార్థి తండ్రి స్నేహితులు సన్మానించడం జరిగింది. విద్యార్థిని తండ్రి తమ చిన్ననాటి స్నేహితుడు లక్ష్మణచందా ఎస్‌విజీ జూనియర్ కళాశాలలోచదివి ప్రస్తుతం ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న సుదర్‌సింగ్ పద్మ దంపతుల కూతురు చందనను నిర్మల్ దివ్యనగర్‌లోని వారి నివాసానికి వెళ్లి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంపత్‌రెడ్డి,రాంరెడ్డి, బాపయ్య, ప్రదీప్‌రెడ్డి, రాజాగౌడ్, శ్రీనివాస్,దన్‌సింగ్, వసంత్, రాజలింగం,తదితరులు పాల్గొన్నారు.

## ఎనిమిది వందల కోట్లకు చేరిన ప్రపంచ జనాభా

ముథోల్,ప్రభాతవార్త :



మండల కేంద్రమౌన ముథోల్‌లోని రబింద్రా ఉన్నత పాఠశాల విద్యార్థులు 800 కోట్ల ఆకారంలో కూర్చుని ప్రపంచ జనాభా పెరుగుతున్న చిత్రాన్ని సూచించారు. నవంబర్ 15 నాటికి ప్రపంచ జనాభా 800 కోట్లకు చేరుకుందని డబ్ల్యూహెచ్‌ఓ వెల్లడిచింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఎనిమిది వందల కోట్ల ఆకారంలో కూర్చోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ అసంవార్ సాయినాథ్ మాట్లాడుతూ జనాభా పెరుగుతూ ఉంటే ప్రకృతి, అడవులు నాశనం అవుతాయని పేర్కొన్నారు. ఫలితంగా అనేక మహమ్మారిలు మానవులపై విజృంభిస్తాయని, వాతావరణం దెబ్బతింటుదని, ఆకలి, పేదరికం, నిరుద్యోగం పెరిగి పోతుందని వెల్లడించారు. మానవులలో పోషకాహారం లోపించి అనేక రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వెల్లడించారు. మానవుల జీవనం పెనుసవాలుగా మారిపోతుందని అన్నారు. జంతువులకు సైతం ఇబ్బందులు తప్పవన్నారు. రాను రాను అడవులు సైతం తగ్గిపోతున్నాయని వెల్లడించారు. జనాభా పెరుగుదల ప్రస్తుత ప్రపంచానికి పెను సవాలుగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ రాజేందర్, డైరెక్టర్ పోతున్న యాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేస్టేషన్ ఆవరణలో ఆకతాయిల ఆగడాలు

బాసర,ప్రభాతవార్త :



బాసర రైల్వే స్టేషన్ ఆవరణలోని పార్కింగ్ స్థలంలో నిలిపి ఉన్న కార్ల టైర్ల నుండి ఆకతాయిలు గాలి తీసేశారు. వారి ఆగడాలు మితిమీరుతున్నాయని కార్ల యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాము వాహనాలను పార్క్ చేసి హైదరాబాద్ వెళ్లామని, అర్ధరాత్రి వచ్చి చూసే సరికి వాహనాలు కదలనలేని పరిస్థితులు నెలకొన్నాయని వాపోయారు. స్టేషన్ అధికారికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అధికారులు సమన్వయంతో ఆకతాయిలకు అడ్డుకట్ట వేయాలన్నారు.

## విద్యార్థులకు టిడి వ్యాక్సిన్‌లు

తిర్యాని,ప్రభాతవార్త;



తిర్యాని మండలకేంద్రంలోని స్థానిక జెడ్పి పాఠశాలలో మంగళవారం ఆర్‌బిఎస్‌కే ఆధ్వర్యంలో టిడి వ్యాక్సిన్‌లను విద్యార్థులకు ఇచ్చారు. ఈ సందర్భంగా తిర్యాని ఆర్‌బిఎస్‌కే వైద్యాధికారి కౌటిల్య మాట్లాడుతూ ధనుర్వాతం, కంఠసర్పి వ్యాధుల నుండి విద్యార్థులను రక్షించేందుకు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ టిడి వ్యాక్సిన్‌లను పంపిణి చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా మంగళవారం తిర్యాని జెడ్పి పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు ఈ వ్యాక్సిన్‌లను ఇవ్వడం జరిగిందన్నారు. మండంలోని అన్ని పాఠశాలల్లో 5వ తరగతి, 10వ తరగతి చదివే విద్యార్థులందరికి ఈ టిడి వ్యాక్సిన్‌లను ఇవ్వడం జరుగుతందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తిర్యాని హెల్త్ సూపర్‌వైజర్ నైతం శ్రీనివాస్, ఫార్మసిస్ట్ పద్మ, ఏఎన్ఎం కళావతి, ఉపాధ్యాయులు అమరేందర్ రెడ్డి, శ్రీనివాస్, ఆశాకార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దళితబంధు పథకంపై అవగాహన సదస్సు

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



పేద దళితవర్గాల ఆర్థిక అభివృద్ధి సాధించేలా సీఎం కేసీఆర్ దళితబంధు పథకానికి శ్రీకారం చుట్టారని ఎస్సీ కార్పోరేషన్ జనరల్ మేనేజర్ ఆనంద్‌కుమార్ అన్నారు. నిర్మల్ రూరల్ మండలం ఎల్లపెల్లి గ్రామంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవ సహకార అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో దళితబంధు పథకంపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా దళితబంధు పథకంలో లబ్ధిపొందిన వారితో మాట్లాడారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో ఈ పథకాన్ని అమలు చేయడంతో దళిత కుటుంబాలు ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నాయని అన్నారు. 2022-23 సంవత్సరంలో ఒక్కో నియోజకవర్గంలో మరో 500 మందినఇ దళితబంధు పథకానికి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ స ర్పంచ్ అల్లోల రవీంధర్‌రెడ్డి, ఎంపిపి రామేశ్వర్‌రెడ్డి, ఎస్సీ కార్పోరేట్ ఈడి హన్మాండ్లు, ఎస్సీ కార్పోరేషన్ జిల్లా అధికారి రాజేశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు విధులకు ఆటంకం కల్గించిన వ్యక్తిపై కేసు నమోదు

ముథోల్,ప్రభాతవార్త :

మండల కేంద్రంలో పోలీసుల విధులకు ఆటంకం కల్గించిన వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఎస్ఐ తిరుపతి పేర్కొన్నారు. ఈనెల 14న విట్లోలి గ్రామానికి చెందిన కాలేవార్ జీవన్ అనే వ్యక్తి పోలీసుల విధులకు ఆటంకం కలిస్తూ దురుసుగా ప్రవర్తించడం, పోలీసులపై అమర్యాదగా నడుచుకున్నందుకు, బ్లూ కోర్ట్ సిబ్బంది అర్జున్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జీవన్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## నిర్మల్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్య పదవికి రమేష్ రాజీనామా

బాసర,ప్రభాతవార్త :

మాజీ డీసీసీ అధ్యక్షులు పవర్ రామారావు పటేల్ బాటలోనే మరికొందరు నేతలు కాంగ్రెస్ పార్టీని వీడుతున్నారు. మంగళవారం రామారావు పటేల్ ఆదేశానుసారం జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్ష పదవికి బి. రమేష్ రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. పటేల్‌కు ఎల్లవేళలా తోడు ఉంటామని కార్యకర్తల నిర్ణయం మేరకు ఏ పార్టీలో చేరేది త్వరలో ప్రకటిన చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వినోద్, సాయినాథ్, తదితరులు పాల్గొన్నారు.

## మచ్కల్‌లో ఈజీఎస్ గ్రామసభ

ముథోల్,ప్రభాతవార్త :



ముథోల్ మండలంలోని మచ్కల్ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామ సభను సర్పంచ్ అశ్విని మైసాజీ అధ్యక్షతన మంగళ వారం నిర్వహించారు. గ్రామసభలో గ్రామంలో ఉపాధిహామీ పథకంలో భాగంగా చేపట్టే పనులను గుర్తించి వివరాలు నమోదు చేసుకున్నారు. ఉపాధిహామీ పథకంలోని పనుల వివరాలను గ్రామస్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు ఆత్మ స్వరూప్, ఉపాధి సిబ్బంది వార్డు సభ్యులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రజాలైఫ్‌కేర్ ఆసుపత్రిలో ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటివైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో 95 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 56 మందికి ఆపరేషన్‌లు అవసరమని వీరికి విడతల వారిగా ఆపరేషన్ నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. అదే విధంగా ప్రతీ మంగళవారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించబడుందని, కంటి శుక్లాలు ఉన్నవారు, కంటి చూపు మందగించిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు తెలిపారు.

# నిర్మల్ వార్త

## ఏబీవీపీ ఆధ్వర్యంలో జనజాతి గౌరవ దివస్

నిర్మల్, ప్రభాతవార్త :



అఖిలభారతీయ విద్యార్థి పరిషత్ ఆద్వర్యంలో మంగళవారం రోజున నిర్మల్ పట్టణంలోని స్థానిక వశిష్ట డిగ్రీ కళాశాలలో జనజాతఇ గౌరవ దివస్ (భగవాన్ బిర్సాముండా జయంతి) ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం జిల్లా కన్వీనర్ చంద్రగిరి శివకుమార్ మాట్లాడుతూ ఆదివాసులలో పోరాటభావాలను రగిలించిన తొలి వీరుడు బిర్సాముండా అని, బిహార్‌తో పాటు అనేక రాష్ట్రాలలో ఆదివాసుల రాజ్యం తీసుకురావడానికి బ్రిటిష్ వారిని తరిమికొట్టడమే జీవిత లక్ష్యంగా 1886 నుంచఇ 1894 వరకు విప్లవాన్ని సాగించిన ధీరుడు అని కొనియాడారు. అదేవిధంగా క్రిస్టియన్ మిషనరీ ఆగడాలపైన ఆయన జరిపిన ఉద్యమానికి సంబంధించిన విషయాలను వివరించారు. ప్రజలకు నైతిక విలువలు, హిందూ మతాన్ని ఆచరించాల్సిన అవసరాలను, దేశ సంస్కృతి, సాంప్రదాయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రముఖ నారి వినోద్ కుమార్, శశి, జశ్వంత్, ఆదిత్య, రఘు, ప్రశాంత్, నితిన్, రమ్య, మనూష, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణపై యువకులకు అవగాహన

ముథోల్,ప్రభాతవార్త :



మండల కేంద్రమైన ముథోల్‌లోని రైతు వేదికలో మంగళవారం రోజున స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (ఉట్నూర్) ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సంస్త ఫ్యాకల్టీ పి.ఆశన్న నిరుద్యోగ యువతకు శిక్షణలో అందిస్తున్న కోర్సులు వివరాలు తెలిపారు. అనంతరం స్థానిక సర్పంచ్ రాజేందర్ మాట్లాడుతూ యువతి యువకులు స్వయం ఉపాధి కొరకు సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోర్సులలో చేరాలని సూచించారు. ప్రస్తుతం మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా స్వయం ఉపాధి శిక్షణ తరగతుల్లో వివిధ కోర్సులు దానికి సంబంధించిన అర్హతలను యువతీ, యువకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అజ్మీర భాస్కర్, రైతు సమస్వయ సమితి అధ్యక్షులు పతంగి కిషన్, యువతి, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకులంలో విద్యార్థులకు బ్లాంకెట్లు పంపిణి

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ మండలం గన్నారం బాయ్స్ 2 మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రిన్సిపల్ జబ్బర్ మంగళవారం విద్యార్థులకు బ్లాంకెట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ చలితీవ్రత పెరడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు మైనార్టీ సెక్రటరి షఫీఉల్లా హెడ్ ఆఫీసర్ నుండి పంపించిన బ్లాంకెట్లను అందించం జరిగిందని అన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకుని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నయీమ్, నరేష్, షిరిన్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## షీటీం సేవలు, సైబర్ నేరాలపై అవగాహన

**దహెగాం,ప్రభాతవార్త :**

మహిళలు, విద్యార్థులు షీటీం, సైబర్ నేరాల పట్ల అవగాహన కల్గి ఉండాలలని షీటీం ఏఆర్ఎస్ఐ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కుమ్రం భీం జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్, అడిషనల్ ఎస్పి (అడ్మిన్) అచ్చేశ్వర్‌రావు ఆదేశాల మేరకు దహెగాం మండలంలోని బీబ్రా, ఇట్యాల పాఠశాలల విద్యార్థులకు షీటీం సేవలు, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఆర్ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ రోజు రోజుకు సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, సైబర్ నేర్థులు తమ పంతా మారుస్తూ అనేక రకాల మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఈ విషయమ విద్యార్థులు తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థులు, మహిళలు అత్యవసర సమయాల్లో 100కు డయల్ చేయాలని షీటీం నెం. 9346987215 కాల్ చేయాలన్నారు. షీటీం క్యూర్‌కోడ్, ఫోన్ హరాస్మెంట్, సైబర్ నేరాలు, బాల్య వివాహాలను అరికట్టడం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఈవిటీజింగ్‌కు పాల్పడే తమకు వెంటనే సమాచారం ఇవ్వాలని అన్నారు. షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హతు ఎస్ఐ సత్తార్, షీటీం కానిస్టేబుల్‌లు సునిత, రమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలు వెంటనే పూర్తిచేయాలి

**కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్ మండలం చారిగాం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్‌బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలను వెంటనే పూర్తిచేయాలని వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు. మంగవారం చారిగాంలో నిర్మిస్తున్న డబుల్‌బెడ్‌రూంలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యాక్షుడు ముంజం ఆనంద్‌కుమార్, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యాక్షులు కోట శ్రీనివాస్‌లు మాట్లాడుతూ పేదలకు సొంత ఇల్లు ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం మండలంలోని చారిగాంలో నత్తనడకనక సాగుతున్నాయని అన్నారు. ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించి 5 సంవత్సరాలు గడిచినా ఇప్పటి వరకు ఒక్క ఇల్లు కూడా పూర్తి కాలేదని, కావున కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్ట్‌లో పెట్టి కొత్త టెండర్ ద్వారా పూర్తిచేయాలని కోరారు. ఇప్పటికైనా డబుల్ బెడ్‌రూం ఇండ్లను వెంటనే పూర్తి చేసి అర్హులైన వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు తుమ్మిడే భీమేష్, ఐద్వా జిల్లా కార్యదర్శి దుర్గం అనిత, నాయకురాలు గెడెం లక్ష్మి, హమాలీ యూనియన్ నాయకులు అల్వాల చంద్రయ్య, రైతు సంఘం నాయకులు జగదీష్ బర్రె, తదిరులు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న లైబ్రరి వారోత్సవాలు

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**

జిల్లా కేంద్రంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం పట్టణంలోని గ్రంథాలయ ఆవరణలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కనకయదవరావ్ ముఖ్య అథితి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుస్తక ప్రదర్శన విద్యార్థులతో, పాఠకులతో నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు, పాఠకులకు గ్రంథాలయ ఆవశ్యకత గురించి వివరించారు. అనంతరం ఆశాఖ విశ్రాంత ఉద్యోగులకు, సామాజిక కార్యకర్తలను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజ్‌గోండ్ సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెందూర్ సుధాకర్, గోడ్వాన, గోండ్ మహాసభ జాతీయ ఉపాధ్యాక్షుడు సిడాం అర్జు, కెరమెరి జడ్పిటిసి దుర్పతబాయి, జైనూర్ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు భగవంత్‌రావు, గ్రంథాలయ ఉద్యోగులు, సిబ్బంది,లైబ్రరియన్ సదానందం, సతీదేవి,వెంకటరమణ, మజీద్,రామయ్య,తదితరులు ఉన్నారు.



## పీడీఎస్‌యూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**

పీడీఎస్‌యూ రాష్ట్ర 22వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జన్కాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో పీడీఎస్‌యూ మహాసభలకు సంబంధించి గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేయాలని విద్య కార్పొరేట్, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని ఉద్దేశ్యంతో డిసెంబర్ 1,2,3వ తేదీల్లో నిజామాబాద్ జిల్లాలో జరిగే మహాసభల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు అజయ్, ప్రదీప్, విలాస్, నితిన్,రమేష్,మధూకర్, తదితరులు ఉన్నారు.




## సినీ తార కృష్ణకు ఘన నివాళులు

**చందుర్తి, ప్రభాతవార్త :**

సూపర్ స్టార్ కృష్ణ అకాల మరణంతో చందుర్తి బస్టాండ్ చౌరస్తాలో చందుర్తి స్పోర్ట్ స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు సూపర్ స్టార్ కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సూపర్ స్టార్ కృష్ణ మృతిపట్ల రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సూపర్ స్టార్ కృష్ణ మరణం సినీ రంగానికి తీరని లోటుతో పాటు తెలుగు రాష్ట్రాల సినీ అభిమానులకు తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. సుమారు 350 పైగా చిత్రాల్లో నటించిన సూపర్ స్టార్ కృష్ణ అల్లూరి సీతారామరాజు సినిమా చరిత్రలో నిలిచిపోయే చిత్రమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, చందుర్తి స్పోర్ట్ స్ క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ అజీమ్, నాయకులు గొట్టె ప్రభాకర్, పులి సత్యంగౌడ్, దెబ్బటి వెంకటేష్, డాక్టర్ రాజలింగం, చిలుక దేవరాజం, కత్తి తిరుపతి, పిట్టల బాబు, జయరాం లక్ష్మణరావు, బుర్ర వెంకట్‌గౌడ్, గుగ్గిళ్ళ గంగాధర్‌గౌడ్, కత్తి తిరుపతిగౌడ్, బత్తుల ప్రసాద్, గండ్ర ప్రకాష్‌రావు, బత్తుల శ్యామ్, బత్తుల అనిల్, కత్తి పర్శయ్యగౌడ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## సెస్ ఆఫీసు ముందు బైఠాయించిన బీజేపీ నాయకులు

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**

మండలంలోని సెస్ కార్యాలయం ముందు భారతీయ జనతా పార్టీ మండలశాఖ అధ్యక్షులు కస్తూరి కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మాట్లాడుతూ ఎలాంటి సమాచారం లేకుండా ప్రభుత్వానికి తలొగ్గి ఆదరాబాదరాగా ఎన్నికలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఇందులో చాలామంది అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించడం జరిగిందని అలాగే బకాయి పేరుతో అనర్హులుగా ప్రకటిస్తూ ఓటరు జాబితా సిద్ధం చేశారని ఇట్టి చర్యలు ఖండిస్తూ అర్హులైనటువంటి వారి పేర్లను జాబితాలో చేర్చాలని కట్ ఆఫ్ తేదీని పొడగించాలని చనిపోయిన వ్యక్తి సభ్యత్వం వారి కుటుంబ సభ్యులపై పేరు మార్పిడి చేసే అవకాశం కల్పించి ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు కొత్తగా నమోదైన సభ్యులకు ఖచ్చితంగా ఓటు హక్కు కల్పించాలని పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సెస్ ఏఈ మహేష్‌కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోల కృష్ణగౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షులు జనార్ధన్, టౌన్ ప్రెసిడెంట్ మెంగని మహేందర్, కరెడ్ల మల్లారెడ్డి, గూడ బాల్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రాంగోపాల్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు వరి వెంకటేష్, కేసుగాని తిరుపతి, మీస సంజీవ్, గోపి, రమేష్, కళ్యాణ్, కార్తీక్, కనకయ్య, అజయ్, వేణు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ గొంతుకపై దాడి చేయడం అప్రజాస్వామికం

**- రసమయిపై దాడి చేసిన వారిపై చర్యలు చేపట్టాలి**

**- తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా కళాకారులు**

**తంగళపల్లి, ప్రభాతవార్త :**

తెలంగాణ గొంతుక, తెలంగాణ ఉద్యమంలో తన గొంతు ద్వారా ప్రజలను ఒక్క తాటిపై నడిపించిన ప్రముఖ కళాకారులు, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌పై దాడి చేయడం అప్రజాస్వామికమని, దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా కళాకారులు అన్నారు. మంగళవారం తంగళపల్లిలో వారు మాట్లాడుతూ రసమయిపై దాడిని తీవ్రంగా ఖండించారు. ఒక కళాకారుడు దళితుడు ఉన్నత స్థాయిలో ఉండటాన్ని చూసి ఓర్వలేని వారు అరాచకానికి ఒడిగట్టారని పేర్కొన్నారు. దాడికి పాల్పడిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎడమల శ్రీధర్‌రెడ్డి, శ్రీరాముల రామచంద్రం, పొద్దుపొడుపు శంకర్, వంతడపుల గణేష్, వంతడపుల ఝాన్సీ, పొత్తూరి రాజు, పూదూరి సంజీవ్, గడ్డం శ్రీనివాస్, గడ్డం దేవయ్య, గుగ్గిళ్ళ పర్శరాములు, వంతడపుల లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష తదితరులు పాల్గొన్నారు.



## పూర్తి స్థాయి ఈఈ అధికారులను నియమించాలని కమీషనర్‌కు వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.




రామగుండం కార్పొరేషన్‌లో ఇద్దరు ఈఈ స్థాయి అధికారులు ఉండాల్సింది పోయి పోను దిగువ స్థాయి అధికారులను ఇన్‌ఛార్జిలుగా నియమించడంతో అభివృద్ధి అతంత మాత్రంగా కొనసాగుతుందని, పూర్తి స్థాయి ఈఈ అధికారులను కమీషనర్ బి.సుమన్ రావుకు 25వ డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు వినతి పత్రం అందజేశారు. ఇన్‌ఛార్జిగాబాధ్యతలు నిర్వహిస్తున్న వారు వారంలో అలా రావడం, ఇలా పోవడం నిర్లక్ష్యంగా వ్యవహారించడం వల్ల అభివృద్ధి కుంటు పడే అవకాశాలున్నాయని పేర్కొనారు. సదరు అధికారపై ఉన్నతాధికారులు దృష్టి సారించి బాధ్యతలు నిర్వహించే విధంగా చేయాలని, అలాగే పూర్తి స్థాయి ఈఈని నియమించాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో గీత కార్మికుని మృతి

వెల్గటూర్,ప్రభాతవార్త :



రోడ్డు ప్రమాదంలో గీత కార్మికుని మృతి చెందిన జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలో మంగళవారం చోటుచేసుకుంది.ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపిన వివరాల మేరకు శాఖపూర్ గ్రామానికి చెందిన నేరెళ్ల సత్తయ్య(57) వృత్తి రీత్యా కల్లు గీసుకొని కుటుంబాన్ని పోషించేవాడు.రోజువారి క్రమంలో మంగళవారం ఉదయం 8 గంటలకు మృతుడు సత్తయ్య కల్లు గీయడానికి ఇంటి నుంచి సైకిల్‌పై వెళ్లి మార్గం మద్యలో లంకోజుల వెంకన్న కుమ్మరి కొలిమి ఇంటిముందు స్టేట్ హై 7 ప్రక్కన గ్రామస్తులతో నిలబడి మాట్లాడుతుండగా రాజారాంపల్లి నుంచి రాయపట్నం వైపు వెళ్తున్నా లారీ టిఎస్ 21 యుబి 0233 డ్రైవర్ అజాగ్రత్తతో అతివేగంగా వచ్చి వెనుకాల నుంచి ఢీ కొట్టడంతో సత్తయ్య టైర్లకింద పడి నుజ్జునుజ్జు అయి అక్కడికక్కడే మృతి చెందాడు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతుని భార్య నేరెళ్ల లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్‌కుమార్ తెలిపారు.సత్తయ్య మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## నిమ్మపల్లిలో రైతుల ఆందోళన

### -గంట పాటు రోడ్డు పై బైఠాయింపు

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో మంగళవారం రైతులు రోడ్డు పై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు రెండు ఏర్పాటు చేసినప్పటికి, రెండు లారీలకు మాత్రమే తూకం వేశారని, మిగితా వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు అధికారులు మొగ్గు చూపడం లేదన్నారు. అదేవిధంగా తాలు,తేమ పేరుతో కటింగ్‌లు పెడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. బస్తాకు రెండు కిలోల చొప్పున కటింగ్ పెట్టడంతో పాటు లారీకి పది బస్తాల తరుగు తీయడంతో రైతులు నష్టపోతున్నారని ఆరోపించారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకవెళ్లిన పట్టించుకోవడం లేదన్నారు. అందుకే తమ సమస్యలు పరిష్కరించే వరకు తమ ఆందోళన విరమించమని రైతులు తెలిపారు. దీంతో రైతులతో తహసీల్దార్ నరేందర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. ఈ ఆందోళనలో నాయకుడు మాజీ సర్పంచ్ బండ సత్తయ్య,నాగండ్ల భూమేష్, దర్ర కొమురయ్య,నాగిరెడ్డి, శేఖర్,బకన్న,రవి, బాల్‌రెడ్డి, కిషన్‌లు పాల్గొన్నారు.

## బిడ్డను చంపిన వారిని శిక్షించి న్యాయం చేయాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



తన బిడ్డను ప్రేమ పేరుతో వేధించి అత్యంత క్రూరంగా గొంతుకోసి హతమార్చిన వారిని శిక్షించి తనకు న్యాయం చేయాలని ఓ మాతృమూర్తి అధికారులను కోరింది. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హతురాలి తల్లి లక్ష్మితో కలిసి సమాజ్ వాధి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మారం తిరుపతి మాట్లాడారు. జిల్లాలోని రామగిరి మండలం వెంకట్రావ్‌పల్లికి చెందిన గొడుగు అంజలి ఏడాది క్రితం ప్రమోన్మాది రాజు చేతిలో అతి దారుణంగా హత్యకు గురైందని, అయినప్పటికీ బాధిత కుటుంబానికి న్యాయం జరగడం లేదని అన్నారు. ఇదే విషయమై సిఎం కెసిఆర్, హోంమంత్రి, కలెక్టర్ తదితరులకు లేఖలు రాసినా ఫలితం లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి నిరసనగా ఈ నెల 22 నుంచి కలెక్టరేట్ వద్ద నిరవధిక నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో తాత సదానందం, మారం వెంకట రమణ, వేల్పుల కుమార్, ఎంచర్ల శ్రీనివాస్ తదితరులున్నారు.

## పాలక వర్గం అవినీతిపై విచారణ జరిపించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



జిల్లాలోని ధర్మారం మండలం మలా్లపూర్ గ్రామ పంచాయతీలో అభివృద్ధి పనుల కోసం వెచ్చించిన నిధుల్లో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని కౌన్సెల్ ఫర్ సిటిజన్ రైట్స్ సభ్యులు డిమాండ్ చేశారు. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రూ.35లక్షల మేర నిధులు గోల్ మాల్ చేశారని ఆరోపించారు. గ్రామ పంచాయతీ పాలక వర్గం తప్పుడు నివేదికలతో లెక్కలను తారుమారు చేశారని ఆరోపించారు. సభ్యుల సంతకాలు లేకుండానే తీర్మాణాలు ఆమోదించడం, చేయని పనులకు బిల్లులు అక్రమంగా పొందారని వివరించారు. జిల్లా కలెక్టర్‌కు సైతం లిఖిల పూర్వక ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బాధ్యులను విధుల నుంచి తొలగించాలని అన్నారు. సమావేశంలో సభ్యులు నిమ్మ తిరుపతి, గుమ్మడి రమేష్ తదితరులున్నారు.

## ఆర్‌ఎఫ్‌సిఎల్ బాధితులకు గత అఖిల పక్షంలో చేసిన నిర్ణయం ప్రకారం వెంటనే డబ్బులు చెల్లించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.




ఆర్‌ఎఫ్‌సిఎల్ బాధితులకు గత అఖిల పక్షంలో చేసిన నిర్ణయం ప్రకారం వెంటనే డబ్బులు చెల్లించాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె.రాజన్న డిమాండ్ చేశారు. మంగళవారం గోదావరిఖనిలోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో ఆర్‌ఎఫ్‌సిఎల్ బాధితులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్‌ఎఫ్‌సిఎల్‌లో ఉద్యోగాల కోసం కొంత మంది దళారులు నిరుద్యోగ యువకుల వద్ద లక్షల రూపాయలు వసూలు చేసిన విషయం అందరికీ తెలిసిందేనని, దళారులు వసూలు చేసిన డ్బులను తిరిగి బాధితులకు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంలో బాధితులు అనేక ఆందోళనల ఫలితంగా వివిధ రాజకీయ పార్టీలు, వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో అఖిల పక్షం ఏర్పాటు చేయడం జరిగిందని, అఖిల పక్ష కమిటీ అనేక ప్రయత్నాలు చేసిన సబ్ కాంట్రాక్టర్ల నుంచి మొదటి విడతగా 6 కోట్లు బాధితులందరికీ సమానంగా పంచాలని, మిగతా డబ్బులు దళారుల వద్ద ఉన్న డబ్బులు వసూలు చేయాలని నిర్ణయించిందని, అఖిల పక్షంలోని కొంత మంది నాయకులు దీనికి భిన్నంగా వ్యవహరిస్తున్నారని, ఇప్పటికైనా సబ్ కాంట్రాక్టర్లు గుండు రాజు, మోహన్ గౌడ్‌లు బాధితులందరికీ డబ్బులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఎమ్మెల్యే చందర్ దీనికి పూర్తి బాధ్యత తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే బాధితులతోపాటు కలిసి వచ్చే పార్టీలతో పెద్ద ఎత్తున ఆందోళనలు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు ఐ.క్రిష్ణ, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు ఈ.నరేష్, చిలుక శంకర్, బాధితులు బి.రమేష్, మల్లేష్, సత్యనారాయణ, శ్రావణ్, శ్రీకాంత్, పూర్ణ చందర్, కుమారస్వామి, తదితరులున్నారు.

### మరపు రాని మహా మనిషి హీరో

## కృష్ణ మరణం బాధాకరం

### తెలుగు సినీ గమనాన్ని పతాక స్థాయికి చేర్చిన ఘనుడు

### ఓసి సామాజిక సంఘాల సమాఖ్య తరపున సంతాపం ప్రకటించిన పోలాడి రామారావు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



అభిమానులు కార్మికులు కర్షకులు సూపర్‌స్టార్‌గా పిలుచుకునే ప్రముఖ నటుడు హీరో కృష్ణ,ఘట్టమనేని శివరామకృష్ణ(79) మంగళవారంవ ఉదయ హఠాన్మరణం చెందడం బాధాకరమని ఓసి సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పొలాడి రామారావు ఓసి సంఘాల జెఎసి తరపున సంతాపం ప్రకటించారు.సాహసమే ఊపిరిగా ధైర్యానికి మారుపేరుగా పట్టుదల మానవత్వం మంచితనం మూర్తీ భవించిన హీరో కృష్ణ నటుడిగా,నిర్మాతగా దర్శకుడిగా,నిర్మాణ సంస్థ అధిపతిగా,తెలుగు సినిమా రంగాన్ని తనదైన ప్రత్యేక శైలితో హాలివుడ్ స్థాయిలో పతాక స్థాయికి తీసుకెళ్లి అయిదు దశాబ్దాల పాటు తెలుగు సినిమా పరిశ్రమకు కృష్ణ అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని రామారావు అన్నారు.350కి పైగా విభిన్న కుటుంబ కథా చిత్రాలతో పాటు సాంఘీక చిత్రాల్లో నటించిన కృష్ణ ప్రజలకు సాంఘిక స్పృహ కల్పించే నటుడిగా జనాదరణ పొందారని ప్రేక్షక హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న కృష్ణ మరణం తెలుగు సినిమా పరిశ్రమకు తీరని లోటని పేర్కొన్నారు.నాటి కార్మిక కర్షకలోకం తమ అభిమాన హీరోగా సూపర్‌స్టార్‌గా భావించారని అన్నారు.అలాంటి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ కృష్ణ కుటుంబ సభ్యులకు అసంఖ్యాక ఆయన అభిమానులకు ఓసి సామాజిక సంఘాల సమాఖ్య తరపున ప్రగాఢ సానుభూతి తెలుపుతన్నట్లు సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పొలాడి రామారావు ప్రకటించారు.

## ఆర్టీసీలోనే ప్రయాణం సురక్షితం

### -వేములవాడ డీఎం భీంరెడ్డి

కోనరావుపేట,ప్రభాతవార్త



ఆర్టీసీలోనే ప్రయాణం చేస్తేనే సురక్షితమని, ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణం చేయవద్దనీ వేములవాడ ఆర్టీసీ డిపో మేనేజర్ భీంరెడ్డి కోరారు. మంగళవారం కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో ఆర్టీసీ ఆధ్వర్యంలో గ్రామస్తులకు ఆర్టీసీ ప్రయోజనాలను ఆయన వివరించారు. ఈ సందర్భంగా డీఎం భీంరెడ్డి మాట్లాడుతూ ప్రయాణీకులను వారి గమ్యస్థలాలకు సురక్షితంగా చేర్చేది కేవలం ఆర్టీసీ మాత్రమే అన్నారు. ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణం చేస్తే, గమ్యస్థలాలకు చేరడం కష్టంగా మారిందనీ, ప్రయాణీకుల కోసం ఆర్టీసీలో అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనుపాటి భారత, ఉపసర్పంచ్ దేవరాజు, ఎంపీటీసీ లక్ష్మి, కంట్రోలర్ శ్రీనివాస్, నాయకులు బాపురెడ్డి,అంజి, వార్డు సభ్యులు, స్థానికులు ఉన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అభివృద్ధే సిఎం కేసీఆర్ లక్ష్యం

- అన్ని రంగాలలో తెలంగాణ అభివృద్ధి - మెడికల్ కళాశాల ఏర్పాటుతో పేద విద్యార్థులు
- డాక్టర్ కల నెరవేరుతున్నాయి - జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి
- జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్రంలో నూతన మెడికల్ కళాశాల ఏర్పాటుతో పేద విద్యార్థుల డాక్టర్ కల నెరవేరుతున్నాయని జగిత్యాల కలెక్టర్ జి.రవి,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ పేర్కొన్నారు.సిఎం కెసిఆర్ చేతుల మీదుగా మంగళవారం హైదరాబాద్ ప్రగతిభవన్ నుండి వర్చువల్‌గా 8 మెడికల్ కాలేజిలు ప్రారంభించారు.ఈ సందర్భంగా జగిత్యాల మెడికల్ కాలేజిలో పాల్గొన్న జిల్లా జడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్,కలెక్టర్ రవినాయక్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్,మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్,అడిషనల్ కలెక్టర్ లత,జెడ్పి వైస్ చైర్మన్ హరిచరణ్‌రావు,మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,ఆర్అండ్‌బి ఈఈ శ్రీనివాస్,మెడికల్ కాలేజి ప్రిన్సిపల్ శివప్రసాద్,వైస్ ప్రిన్సిపల్ డేవిడ్,ప్రొఫెసర్లు విద్యార్థులు అధికారులు పాల్గొని మాట్లాడుతూ ఆరున్నర దశాబ్దాల్లో ఆరోగ్య రంగంలో సాధ్యం కాని ఎన్నో రికార్డులను తెలంగాణ ప్రభుత్వం 8 ఏళ్లలో సాధించింది ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు పాలనలో ఆరోగ్య తెలంగాణ దిశగా వేగంగా అడుగులు వేస్తున్నదని అన్నారు.ఒకవైపు వైద్య,విద్య,మరోవైపు నాణ్యమైన వైద్యాన్ని రాష్ట్ర ప్రజలకు





చేరువ చేస్తుందని అన్నారు.అంతే కాకుండా ప్రాజెక్టులు నిర్మించి తాగు సాగునీటికి రాష్ట్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారన్నారు.రైతాంగం నీటి సౌకర్యంతో పంటలు అధిక దిగుబడులు తీస్తున్నారని పేర్కొన్నారు.డాక్టర్ చదువుల కోసం ఇతర రాష్ట్రాలు వెళ్లకుండా ఉండేందుకే రాష్ట్రంలో ప్రతి జిల్లాలలో మెడికల్ కాలేజి ఏర్పాటు చేయాలని సిఎం కెసిఆర్ నిర్వహించారని అందులో భాగంగానే ఒక్కొక్క జిల్లాలో కాలేజిలు ప్రారంభించడం జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో పేద నిరుపేదలు ఇంజనీర్లుగా వైద్యులుగా మంచి స్థానాలు సంపాదించుకొని తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యంలో కావాలని కులమతాలకు అతీతంగా రాష్ట్రం అభివృద్ధి చెందాలని ఉద్దేశంతోనే అనేక సంక్షేమాలతో పాటు విద్య,వైద్యం ఉచితంగా అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.సిఎం కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చడానికి ఎంతో కృషి చేస్తున్నాడని అందులో భాగంగానే తెలంగాణలోని ప్రతి ఒక్కరు తెలంగాణ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పేర్కొన్నారు.జగిత్యాలని జిల్లాగా చేసి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ,మంగళవారం జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజిని ప్రారంభించి జగిత్యాల ప్రాంత ప్రజల దశాబ్దాల కల నెరవేర్చిన సిఎం కెసిఆర్‌కు జగిత్యాల జిల్లా ప్రజల పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# సెర్ప్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శన

- జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఎస్.వినోద్

**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :** జగిత్యాల అర్బన్,రూరల్ మండలాల్లో సెర్ప్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఎస్.వినోద్ సందర్శించారు.అర్బన్ మండలంలో ధరూర్, అంబరిపేట, రూరల్ మండలంలో అంతర్గాం కేంద్రాలను సందర్శించి,కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియ, రైతు నమోదు,తూకం,నాణ్యత ప్రమాణాలు,పుస్తకాల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సెర్ప్ మహిళ సంఘాల ద్వారా 146 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు ఇట్టి కేంద్రాలను ఉపయోగించుకోవాలని,నాణ్యత ప్రమాణాలు పాటించి ధాన్యం అమ్మాలని,వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించిన ధాన్యం మాత్రమే కేంద్రంలో నిర్వహకులు తూకం వేయించాలని రైతులు తప్పనిసరిగా తమ ఆధార్‌కార్డు, పట్టా పాస్‌బుక్,బ్యాంక్ ఖాతా జిరాక్స్ ప్రతులను కేంద్రం



వారికి తప్పనిసరిగా ఇచ్చిపేరు నమోదు చేసుకోవాలని అన్నారు. ఎపిఎం, సిసిలు, కేంద్రం సిబ్బంది,నిర్వహకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ రోడ్డు కదా.. ఏమైనా చేస్తాం.. ఎవరేమంటారు..!

- ఇళ్ళ ముందు ర్యాంపులు... రోడ్డుపై వాహనాలు
- సెట్ బ్యాక్ లేకపోవడంతోనే సమస్యలు - పట్టింపులేని పట్టణ ప్రణాళిక అధికారులు

**సిరిసిల్ల, ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లాగా ఏర్పడడంతో స్పీడ్‌గా సిరిసిల్ల పురపాలక సంఘం పరిధిలో జనాభా పెరుగుతుంది. అందుకు అనుగుణంగా రహదారి విస్తరణ జరగడం లేదు. ఉన్న రోడ్లు కుదించుకుపోతున్నాయి. చిన్నచిన్న ఇరుకు వీధుల్లో అగ్ని ప్రమాదాలు మరియు ఆకస్మికంగా హాస్పిటల్స్‌కు వెళ్లేందుకు అంబులెన్స్‌లు, ఆటోలు, వాహనాలు రావాలంటే ప్రజలు ముప్పు తిప్పలు పడాల్సిందే. ఈలోగా వారికి జరగరాని నష్టం జరిగితే బాధ్యులు ఎవరనే విషయాన్ని ఎవరూ పట్టించుకోవడం లేదు. సుభాష్‌నగర్‌లో గల ఒక ఇంటిముందు ర్యాంపు ఇలా రోడ్డుపై దాకా వేయడంతో వాహనాలు రోడ్డుపైనే పార్కింగ్ చేస్తున్నారు. ప్రధాన రహదారి అయిన పెద్ద బాజరులో వ్యాపార సముదాయం ముందు ర్యాంపు ఏర్పాటు చేసి వ్యాపార సామాగ్రిని పెట్టడంతో భారీ వాహనాలు రోడ్డుపైన పార్కింగ్ చేస్తున్నారు. ఆటో నగర్‌లో ఇంటి ముందు ర్యాంపులు రోడ్డుపై వరకు వేయడంతో కార్లు ఇలా రోడ్డుపై పార్కింగ్ చేస్తూ ఉంటే వాహనదారులు ఇబ్బందిపడుకుంటూ వెళ్తున్నారు.





**పట్టణంలో పెరుగుతున్న ఆక్రమణలు...:** నగరంలో అక్రమాలు విపరీతంగా పెరుగుతున్నాయి. నూతన ఇంటి నిర్మాణం చేస్తే నిబంధనల ప్రకారం రోడ్డుకు వదలాల్సిన సెట్ బ్యాక్ వదలడం లేదు. పైగా వారు గేట్లు లోపలికి తెరుచుకునేలా బిగించుకోవాల్సి ఉండగా బయటకు వచ్చేట్లు నిర్మించుకుంటున్నారు. వేగంగా వచ్చే వాహనదారులు ప్రమాదాలకు గురయ్యేలా వ్యవహరిస్తున్నారు. భవనాల ముందు ర్యాంపులు, గద్దెలు ప్రహారీలు నిర్మించుకుంటుండగా సగం దారి కబ్జాలోనే ఉంటుంది. ఆటోనగర్, మెహర్‌నగర్, సుభాష్‌నగర్, నెహ్రూనగర్, పెద్ద బజార్ , రథంగుడి, అంబేద్కర్ నగర్ రహదారిలో తదితర ప్రాంతాల్లోని వీధులు రాకపోకలు సాగించకుండా దారుణంగా మారుతున్నాయి. సిరిసిల్ల పట్టణం ప్రజలకు అసౌకర్యం కల్పించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన ఆలోచన అత్యధిక శాతం ప్రజల్లో ఉండటం లేదు. మున్సిపల్ రోడ్డు కదా... ఏమైనా చేస్తామనే ధోరణిలో కొందరు ఉంటున్నారు. దీనికి కొందరు వార్డు కౌన్సిలర్లు సైతం ఓట్ల కోసం వత్తాసు పలుకుతుండడం కట్టడి చేసేందుకు ప్రయత్నించే అధికారులపై బెదిరింపులకు దిగుతుండడం గమనార్హం. వార్డుల్లో ప్రజలను చైతన్యవంతులు చేయాల్సిన బాధ్యత ఆయా వార్డుల పాలకులదే. గల్లీదారులను ఏ సమయంలోనైనా రాకపోకాలు సాగించేలా మార్చుకోవాలి. ప్రతి పౌరుడు ఆ దిశగా అడుగులు వేస్తే సిరిసిల్ల పట్టణం సుందర నగరానికి సార్థకత ఉంటుంది.

# అర్హులైన గిరిజనులకు జీవనోపాధి కోసమే పోడు భూములపై హక్కుల కల్పన

- 14 వేల 31 ఎకరాలపై హక్కుల కోసం 5 వేల 940 దరఖాస్తులు
- 66 గ్రామాలలో క్షేత్ర స్థాయిలో సర్వే పూర్తి చేసిన అధికారులు
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 15, ప్రభాతవార్త :** అటవీ భూములపై ఆదారపడి జీవనం సాగించే గిరిజనుల జీవనాదారం దెబ్బతినకుండ న్యాయబద్ధంగా జీవనభృతి కోసం సాగు చేసుకుంటున్న రైతులకు భూములపై హక్కులు కలినపంచాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం పోడు భూముల హక్కుల కల్పన కోసం తీసుకోవాల్సిన చర్యలపై రెవెన్యూ, పంచాయితీ రాజ్, అటవీ అధికారులతో



సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్ఓఎఫ్ఆర్ చట్టం 2006 లోని నిబంధనలు, మార్గదర్శకాలను అధికారులకు కలెక్టర్ వివరించారు. జిల్లాలో 66 గ్రామాలకు చెందిన ప్రజల నుంచి 14 వేల 31 ఎకరాలపై హక్కులు కల్పించాలని కోరుతూ 5 వేల 940 క్లైమ్స్ రాగా వీటి సర్వే క్షేత్ర స్థాయిలో అధికారులు పూర్తి చేయడం జరిగిందన్నారు. అటవీ హక్కుల గుర్తింపు చట్టం ఆర్ఓఎఫ్ఆర్ 2006 ప్రకారం గ్రామ సభలను ఏర్పాటు చేసి గ్రామం వారిగా సర్వే రిపోర్ట్‌ను గ్రామ సభ ముందు ఉంచాలని చెప్పారు. గ్రామ సభల ఏర్పాటు విషయాన్ని ముందుగానే సంబదికులకు తెలియజేయలని కలెక్టర్ తెలిపారు. గ్రామసభలో సరిపడా కోరం ఉంటేనే సమావేశం నిర్వహించాలని, సభ ఏర్పాటుకు ముందే పోడు భూములపై హక్కుల కోసం పెట్టుకున్న దరఖాస్తుదారులకు సంబందించి ఏమైనా రెవెన్యూ పట్టా భూములు కలిగి ఉంటే ఆ వివరాలు సంబందిత తహసీల్దార్‌లు పంచాయితీ రాజ్ అధికారులకు తెలిపాలని కలెక్టర్ పెర్కొన్నారు. గ్రామ సభలో తీసుకున్న నిర్ణయాలను విధిగా రికార్డ్ చేయాలని, సమావేశం వివరాలను పోటో, వీడియో గ్రిఫీ చేయలన్నారు. అటవీ హక్కుల చట్టంలోని నిబందనల మేరకు గ్రామ సభలను నిర్వహించాలని ఈ నెలాఖరులోగా గ్రామ సభల నిర్వహణ పూర్తి చేయలన్నారు. గ్రామసబ సిఫారసులను ఆర్‌డిఓ ఆద్వర్యంలోని సబ్ డివిజనల్ స్థాయి కమిటీకి అక్కడి నుంచి జిల్లా స్థాయి కమిటీకి పంపాల్సి ఉంటుందన్నారు. రాష్ట ప్రభుత్వ స్పిరిట్‌ను అర్దం చేసుకుంటూ రెవెన్యూ, పారెస్ట్, వ్యయసాయ శాఖ, పంచాయితీ రాజ్ శాఖల అదికారులు అర్హులకు మాత్రమే హక్కులు దాఖలు పడేలా చేయలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, ఆర్‌డిఓ టి శ్రీనివాసరావు, పవన్ కుమార్, జిల్లా అటవీ అదికారి బాలమని, జడ్పీ సిఈఓ గౌతమ్ రెడ్డి, పంచాయితీ అధికారి రవీందర్, తహసీల్దార్‌లు, ఎంపిడిఓలు పాల్గొన్నారు.

## యువత సన్మార్గానికి క్రీడలు దోహదపడతాయి : ఎమ్మెల్సీ, సిపి



**వీణవంక, ప్రభాత వార్త:** వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో యువత సన్మార్గంలో ప్రయాణించడానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయి అని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, సిపి సత్యనారాయణలు అన్నారు. మంగళవారం మండలంలో కోర్కల్ గ్రామంలో వీణవంక పోలీసుల ఆధ్వర్యంలో ఒక్క రోజు మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేయగా దీనిని ఎమ్మెల్సీ, సిపిలు ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ... శారీరక ధారుడ్యం ఉంటే మానసికంగా అన్నిరంగాల్లో రాణిస్తారని పేర్కొన్నారు. యువత క్రీడలతో పాటు నిరంతర విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వం యువకులకు పలు ఉద్యోగాల కోసం నోటిఫిషన్‌లను విడుదల చేసిందన్నారు. ఈ ప్రాంతం నుంచి కూడా ఎస్‌పి, డిఎస్‌పి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ పోటీలో 14 టీములు పాల్గొనగా మొదటి స్థానంలో మల్లారెడ్డిపల్లి, రెండవ స్థానంలో వీణవంక టీమ్ నిలవగా సిఐ, ఎస్ఐతో పాటు ఎంపిపి, జడ్పిటిసి, విండో చైర్మన్లు గెలుపొందిన టీమ్‌లు ట్రోఫీ అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిపి శ్రీనివాస్, సిఐ సురేష్, ఇల్లందకుంట ఎస్ఐ తిరుపతి, ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్పిటిసి వనమాల సాధావ రెడ్డి, విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, స్థానిక సర్పంచ్ వరలక్ష్మి స్వామి, ఎంపిటిసి సంఘ స్వరూప సమ్మయ్యలతో పాటు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు పాల్గొన్నారు.

